# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 7 | సంపుటి : 4 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 10-05-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

పుస్తకమ్ముచదువు,మస్తకమ్ముచదువు,
మార్కులున్న వచ్చు, మార్పు కలుగు
పుస్తకమ్ము బడిన మస్తకమ్ము ధరన
ప్రతి నరునికి గూడ బ్రతుకునేర్పు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


## ముంచుకొస్తున్న సూపర్ ఎల్ నినో!

- అత్యధికంగా నమోదవుతున్న సముద్ర ఉష్ణోగ్రతలు
- భారత్‌లో ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు తగ్గే ప్రమాదం?



న్యూఢిల్లీ మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
వాతావరణంలో అంతకంతకూ చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ప్రపంచంలోని మహా సముద్రాలు ఉగ్రరూపం దాల్చాయి. దీంతో వాతావరణ పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి. సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు ఇప్పటికే గరిష్టానికి చేరాయి.

-మిగతా 2 లో

## తారా.. సక్సెస్

- రక్షణ రంగంలో డీఆర్డీవో మైలురాయి
- టెక్నికల్ అడ్వాన్స్‌డ్ రేంజ్ ఆగ్మెంటేషన్ ఆవిష్కరణ
- స్వదేశీ పరిజ్ఞానంతో గ్లైడ్ వెపన్ సిస్టమ్‌గా అభివృద్ధి
- ఒడిశా తీరంలో తొలి గగనతల పరీక్ష విజయవంతం
- యుద్ధనౌకల నుంచి తారాతో వార్‌హెడ్ల ప్రయోగం




న్యూఢిల్లీ, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) దేశీయ రక్షణ రంగంలో మరో మైలురాయిని చేరుకుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దేశంలో రూపొందించిన మొట్టమొదటి స్వదేశీ గ్లైడ్ వెపన్ సిస్టమ్ 'తారా' (టెక్నికల్ అడ్వాన్స్‌డ్ రేంజ్ ఆగ్మెంటేషన్)ను ఆవిష్కరించింది. ఒడిశా తీరంలోని తొలి గగనతల పరీక్షను

-మిగతా 2 లో



## బండికి సన్‌స్ట్రోక్

- కేంద్ర మంత్రి కుమారుడిపై పోక్సో కేసు
- పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో బాధితురాలి తల్లి ఫిర్యాదు
- మా కుమార్తెని లైంగిక వేధింపులకు గురిచేశాడు రెండుసార్లు ఆత్మహత్యాయత్నం
- ఆరు గంటల హైడ్రామా తర్వాత కేసు నమోదు..!
- నాపై హనీట్రాప్ చేశారు : బండి సంజరు కొడుకు భగీరథ్

కరీంనగర్
బాలికపై లైంగికవేధింపుల ఆరోపణలతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు కుమారుడిపై పేట్ బషీరాబాద్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకెళ్తే.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సుచిత్ర ప్రాంతానికి చెందిన 17 ఏండ్ల బాలికను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు కుమారుడు బండి భగీరథ్ లైంగిక వేధింపులకు గురిచేసినట్టు బాధితురాలి తల్లి శుక్రవారం రాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ప్రకారం, బాధిత బాలికకు బండి భగీరథ్‌తో గత ఏడాది కాలంగా పరిచయం

-మిగతా 2 లో

## సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

### పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

- రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
- రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం
- నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ..

-మిగతా 2 లో





## బీజేపీయే మాకు మొదటి శత్రువు

- దానిని ఓడించేందుకు విపక్షాలన్నీ ఏకం కావాలి
- బీజేపీని వ్యతిరేకించే విద్యార్థి సంఘాలూ.. స్వచ్ఛంద సంస్థలు పోరాటంలో భాగస్వాములే
- ఆ పార్టీని ఎదుర్కొనేందుకు ఎవరితోనైనా చర్చలకు సిద్ధం
- బెంగాల్ మాజీ సీఎం మమత పిలుపు

కోల్‌కతా:
బెంగాల్‌లో తొలిసారి అధికారంలోకి వచ్చిన బీజేపీని ఓడించేందుకు విపక్షాలన్నీ ఏకం కావాలని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలే కాకుండా బీజేపీని వ్యతిరేకించే విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా కాళీఘాట్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో మమత పాల్గొన్నారు. బీజేపీయే తమకు మొదటి శత్రువని, ఆ పార్టీని ఎదుర్కొనేందుకు ఎవరితోనైనా చర్చలు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు మమతా తెలిపారు. ఎన్నికల ఫలితాల తర్వాత బెంగాల్ వ్యాప్తంగా టీఎంసీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని మమత ఆరోపించారు. బీజేపీ శ్రేణుల్లోకి సంఘ విద్రోహ శక్తులు ప్రవేశించాయని, రాష్ట్రవ్యాప్తంగా వారు అరాచకాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో విజయం సాధించిన రోజు నుంచే తమకు కేటాయించిన భద్రతను బీజేపీ ఉపసంహరించుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం దేశవ్యాప్తంగా

-మిగతా 2 లో

## విజయ్‌కి లైన్ క్లియర్

- నేడు తమిళనాడు సీఎంగా ప్రమాణం
- మరో తొమ్మిది మంది మంత్రులు కూడా
- ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం
- 13న విశ్వాస పరీక్ష 120 మంది మద్దతుతో గవర్నర్ అంగీకారం
- మా పథకాలను కొనసాగించండి : స్టాలిన్

ఎట్టకేలకు తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ పచ్చజెండా ఊపారు. శనివారం సాయంత్రం 6:30 గంటలకు నాలుగో సారి గవర్నర్‌ను విజయ్ కలిశారు. మద్దతు తెలిపిన పార్టీలతో విజయ్ గవర్నర్ కలిశారు. దాదాపు గంటన్నర పాటు సమావేశం జరిగింది. మద్దతు లేఖలను పరిశీలించిన తర్వాత గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు.

2



## రేపటి నుంచి జనగణన

- తొలి దశలో హౌస్ లిస్టింగ్.. హౌస్ సెన్సస్
- జూన్ 9 వరకు కొనసాగనున్న ప్రక్రియ
- విధుల్లో 88,470 మంది సిబ్బంది
- ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించనున్న ఎన్యుమరేటర్లు



హైదరాబాద్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాష్ట్రంలో రేపటి నుంచి జనగణన మొదటి దశ హౌస్‌లిస్టింగ్ సర్వే (హెచ్‌ఎల్‌ఎస్) ప్రారంభం కానుంది. జూన్ 9 వరకు జరిగే సర్వేలో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి ప్రజల వివరాలను సేకరిస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఫిబ్రవరి 9 నుంచి 28, 2027 వరకు పాపులేషన్ ఎన్యుమరేషన్ చేస్తారు. తొలిసారిగా డిజిటల్ విధానంలో జనగణన చేస్తున్నారు. ఇందులో భాగంగా 33 రకాల ప్రశ్నలు అడుగుతారు. ప్రస్తుతం చేపట్టే ప్రక్రియలో కేవలం ఎస్సీ, ఎస్టీ కులాల వివరాలను మాత్రమే నమోదు చేస్తారు. నేటితో సెల్ఫ్ ఎన్యుమరేషన్ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ. నమోదు చేసుకున్న వారు ఐడీ నంబర్‌ను ఎన్యుమరేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. రాష్ట్రంలో జనగణన హౌస్ లిస్టింగ్ సర్వేలో 88,470 మంది సిబ్బంది పాల్గొననున్నారు.

-మిగతా 2 లో

## నేడు తెలంగాణకు ప్రధాని రాక

### భారీ జన సమీకరణకు ఏర్పాట్లు

- సుమారు 8 వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం
- బెంగాల్ గెలుపుతో ఉత్సాహంగా ఉన్న బీజేపీ చేరికలు ఉంటాయా?
- బీజేపీకి టచ్‌లో ఉన్న బీఆర్ ఎస్, కాంగ్రెస్‌నేతలెవరు?
- గ్రేటర్ లోని కాంగ్రెస్ బీజేపీ నేతలు చేరే అవకాశం
- గ్రేటర్‌లో పాగా వేయడమే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్

బెంగాల్‌పై ఫోకస్ చేసి మరీ కొట్టారు. నెక్స్ట్ మిషన్ సౌత్ లో భాగంగా..తెలంగాణపై బీజేపీ కాన్సంట్రేట్ చేసింది. నైజాంలోనూ కాషాయ జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత...నరేంద్ర మోదీ తొలి సభ తెలంగాణలోనే జరుగనుంది. ఈ సభా వేదికగా.. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ తెరలేపనుందా? ఇంతకు కమలనాథులతో టచ్‌లో ఉన్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలెవరు? మోదీ సభలో చేరికలు ఉండబోతున్నాయనే టాక్ నిజమేనా.. మైండ్ గేమా? ఆఫ్టర్ ఏ లాంగ్ టైమ్..ప్రధాని మోదీ షెడ్యూల్ టూర్ ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 7 గంటల వరకు హైదరాబాద్‌లో టైమ్ స్పెండ్ చేయనున్నారు.

2





## బెంగాల్ సీఎం గా సువేందు అధికారి

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించి గవర్నర్‌ఆర్‌ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు

కోల్‌కతా,
పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్టానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు,

-మిగతా 2 లో

## 23 రాష్ట్రాల్లో త్వరలో సర్ !



2

# ముంచుకొస్తున్న సూపర్ ఎల్ నినో!

మొదటి తరువాయి

యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియమ్ రేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్(ఈసీఎండబ్ల్యూఎఫ్)కు చెందిన వాతావరణ నిపుణుడు సమంథా బర్గస్ మీడియా ఏజెన్సీ ఎఎఎఫ్‌తో మాట్లాడుతూ 'కొద్ది రోజుల్లో మనం మరోమారు అత్యధిక స్థాయి సముద్రపు ఉపరిత ఉష్ణోగ్రతలను తిరిగి చవి చూడబోతున్నాం' అని హెచ్చరించారు. ఈసీఎండబ్ల్యూఎఫ్‌కు చెందిన అధికారిక వాతావరణ పర్యవేక్షక కార్యక్రమం కోపర్నికస్‌క్లైమేట్ చేంజ్ సర్వీస్ తెలిపిన వివరాల ప్రకారం 2026 ఏప్రిల్‌లో సముద్రపు ఉపరిత ఉష్ణోగ్రతలను పరిశీలించగా, మరోమారు అత్యధిక స్థాయికి చేరాయని వెల్లడయ్యింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదయ్యాయి. ఇది గతంలోని బెంచ్ మార్క్ కన్నా 1.43 డిగ్రీ సెల్సియస్ అధికం. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడమనేది ఆకస్మికం కాదని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే ఇది ఎల్ నినో ప్రారంభానికి సంకేతమంటున్నారు. ఇది సూపర్ ఎల్ నినోకు దారి తీయవచ్చని హెచ్చరిస్తున్నారు. సూపర్ ఎల్ నినో గురించి తెలుసుకోవాలంటే ముందుగా ఎల్ నిలో గురించి తెలుసుకోవాలి. ఏటా మహా సాగరాల ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి. అయితే ఉష్ణ మండలాలు మీదుగా వీచే తూర్పు గాలులకు ఈ అత్యధిక ఉష్ణోగ్రతలు భంగం కలిగిస్తాయి. నిజానికి ఈ గాలులు ప్రపంచ వాతావరణ సరళిని సమతుల్యంగా ఉంచేందుకు దోహదపడతాయి. ఈ గాలులు బలహీన పడినప్పుడు మహా సాగరాల ఉపరితల ఉష్ణోగ్రతలు మరింతగా పెరుగుతాయి. ఫలితంగా భూ వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో కొన్ని చోట్ల వరదలు సంభవిస్తాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఎండలు మండిపోతాయి. ఇటువంటి పరిస్థితినే ఎల్ నినో అంటారు. సముద్రపు ఉష్ణోగ్రతలు చారిత్రక సగటు కంటే 0.5 డిగ్రీల సెల్సియస్ పెరగడం అనివార్యం. అయితే సూపర్ ఎల్ నినో స్థితిలో సముద్రపు ఉపరిత ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల సెల్సియస్ కన్నా అధికం అవుతాయి.

# తారా.. సక్సెస్

మొదటి తరువాయి

విజయవంతంగా చేపట్టింది. డీఆర్డీవో, భారత వైమానిక దళం సంయుక్తంగా 'తారా' పనితీరును పరీక్షించాయి. 'తారా' అనేది ఒక మాడ్యులర్ రేంజ్ ఎక్స్‌టెన్షన్ కిట్. దీని ప్రధాన ఉద్దేశం సాధారణ బాంబులను లేదా యుద్ధనౌకల నుంచి ప్రయోగించే అన్‌గైడెడ్ వార్‌హెడ్లను (సాధారణ మందుగుండు సామగ్రి) అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించే 'ప్రిసిషన్ గైడెడ్ వెపన్స్'గా మార్చడం. తక్కువ ఖర్చు, ఎక్కువ సామర్థ్యంతో 'తారా'ను అభివృద్ధి చేశారు.

శత్రువులను నాశనం చేసేలా..

భూమిపై ఉన్న శత్రువులను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసేలా 'తారా'ను డీఆర్డీవో అభివృద్ధి చేసింది. దీనికి చాలా తక్కువ ఖర్చుతో కూడిన అత్యాధునిక సాంకేతికతను వాడినట్లు చెబుతున్నారు. తారా సాంకేతికత కోసం హైదరాబాద్ లోని డీఆర్డీవో రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్సీఐ)తో పాటు ఇతర డీఆర్డీవో ప్రయోగశాలలలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు సహకరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా పారిశ్రామిక భాగస్వామ్యం కూడా తీసుకున్నట్లు చెబుతున్నారు. తారాను ప్రయోగాత్మకంగా గురువారం పరీక్షించినా, ఈ ఆయుధాలను ఇప్పటికే ఉత్పత్తి చేసేలా రక్షణ మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుందని అంటున్నారు.

కాగా, తారా తొలిప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆనందం వ్యక్తం చేశారు. డీఆర్డీవో, వైమానిక దళంతో పాటు పారిశ్రామిక సహకారం అందజేసిన సంస్థలను రక్షణ మంత్రి అభినందించారు. స్వదేశీ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడంలో ఇదొక కీలక అడుగుగా ఆయన అభివర్ణించారు.


# బెంగాల్ సీఎం గా సువేందు అధికారి

మొదటి తరువాయి

యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు. గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

# 23 రాష్ట్రాల్లో త్వరలో సర్ !

న్యూఢిల్లీ



కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీతో పాటు దేశంలోని 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్) ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్టు డైలీ జాగరణ్ న్యూస్ వెబ్‌సైట్ నివేదిక తెలిపింది. దీనికి సంబంధించిన ప్రకటన వచ్చే వారంలో వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్, కేరళ తదితర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన దరిమిలా కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) 'సర్' నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నది. నిజానికి ఈ ప్రక్రియ గడచిన ఏప్రిల్‌లోనే చేపట్టాల్సి ఉన్నప్పటికీ, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ కారణంగా జాప్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ తిరిగి ప్రారంభించడంపై ఎన్నికల సంఘం వచ్చే వారంలో అధికారిక ప్రకటన చేయనున్నట్టు సమాచారం

# రేపటి నుంచి జనగణన

మొదటి తరువాయి

వీరిలో 75,549 మంది ఎన్యుమరేటర్లు కాగా 12,921 మంది సూపర్ వైజర్లు ఉన్నారు. ఎన్యుమరేటర్లు 68,622 మందికి అదనంగా మరొక 10 శాతం 6,927 మందిని రిజర్వ్‌లో ఉంచారు. దీంతో మొత్తం ఎన్యుమరేటర్లు 75,549 మంది కానున్నారు. సూపర్ వైజర్లు 11,711 మంది, రిజర్వ్ 1,210 మంది కలిపి మొత్తం 12,921 కానున్నారు. ఇలా మొత్తం 88,470 మంది సిబ్బంది సేవలను వినియోగించుకోనున్నారు.

ఒక్కో ఎన్యుమరేటర్‌కు 800 జనాభా..

ఈనెల 11 నుంచి జూన్ 9 వరకు సిబ్బంది తమకు కేటాయించిన బ్లాకుల్లో హెచ్ఎల్ఎస్ చేయనున్నారు. ఎన్యుమరేటర్ల దగ్గర ఉన్న మొబైల్‌లోనే జనగణన కోసం రూపొందించిన అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేయడంతో పాటు ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఆండ్రాయిడ్ 12.0 వర్షన్, ఐవోఎస్ 15.0 తో పాటు వేరే వర్షన్ ఉన్నవారి ఫోన్‌లో యాప్‌ను ఇన్ స్టాల్ చేయవచ్చు. యాప్ 16 భాషల్లో అందుబాటులో ఉండే విధంగా రూపొందించారు. వారి నంబర్‌కు ఓటీపీ ద్వారా యాక్టివేట్ చేస్తారు. ఇంటర్నెట్ లేకున్నా.. మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఎన్యుమరేటర్లు ఇంటర్నెట్ ఉన్న దగ్గర నుంచి అదే రోజు కానీ ఆ తరువాతి రోజు లేదా రెండు రోజులకు ఒకసారి వివరాలను అప్‌లోడ్ చేయవచ్చు. దీంతో గిరిజన, ఆదివాసీ తండాలు, కొండలు, గుట్టలు, కరెంటు, నెట్ లేని గూడెల్లో సర్వేకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఉదయం వేళల్లో సర్వే చేస్తే ప్రజలు ఇంటి వద్ద ఉండే అవకాశం ఉన్నందున ఎండ వేడి ఎక్కువ కాకముందే వివరాలను సేకరించాలని అధికారులకు స్పష్టం చేశారు. అయితే వారికి ఈ సమయంలోనే సర్వే చేయాలని ఎక్కడా నిర్దేశించలేదు.

# బండికి సన్‌స్ట్రోక్

మొదటి తరువాయి

ఉన్నట్టు తెలుస్తోంది. మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా బాలికపై అతను లైంగికదాడికి యత్నించాడని బాధితురాలి తల్లి ఆరోపించింది. ఈ ఘటనల కారణంగా బాలిక మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురై రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిపింది. కాగా పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. భగీరథ్‌పై కేసు నమోదు నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఆరు గంటల హైడ్రామా తర్వాత కేసు నమోదు..!

ఇదిలా ఉంటే, తన కుమారుడిపై కేసు నమోదు కాకుండా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజరు తీవ్ర ప్రయత్నాలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సుమారు ఆరు గంటలపాటు హైడ్రామా నడిచిన అనంతరం పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్టు సమాచారం. దీనిపై శనివారం ఉదయం నుంచి మీడియాలో వార్తలు రావడంతో కేసు నమోదు చేసినట్టు తెలిసింది. ఇక గతంలో ఉత్తరప్రదేశ్‌లో కూడా బండి భగీరథ్‌పై వివాదాస్పద ఆరోపణలు వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. మహీంద్రా యూనివర్సిటీలో చదువుతున్న సమయంలో ఓ సహ విద్యార్థినిపై దాడి ఘటనలో కూడా ఆయన పేరు వినిపించిన సంగతి తెలిసిందే.

నాపై హనీట్రాప్ చేశారు : బండి సంజరు కొడుకు భగీరథ్ ఫిర్యాదు

స్నేహితులతో కలిసి తనతో పరిచయం పెంచుకుని స్నేహం పేరుతో సన్నిహితంగా ఉంటూ తనపై హనీట్రాప్ చేశారని, కావాలని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజరు కుమారుడు భగీరథ్ కరీంనగర్ స్టేషన్‌లో ఈనెల 8న సాయంత్రం ఇచ్చిన ఫిర్యాదు వెలుగులోకి వచ్చింది. తన కూతురుకు మద్యం తాగించి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడని భగీరథ్‌పై బాధితురాలి తల్లి హైదరాబాద్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పోక్సో కేసు నమోదు చేయాలనే డిమాండ్ సర్వత్రా వెల్లువెత్తింది. ఈ నేపథ్యంలో భగీరథ్ ముందు రోజే కరీంనగర్‌లో ఫిర్యాదు చేశాడన్న ఎఫ్ఐఆర్ కాపీ ఇప్పుడు బయటకి రావడం గమనార్హం.

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

మొదటి తరువాయి

అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఫ్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

# బీజేపీయే మాకు మొదటి శత్రువు

మొదటి తరువాయి

ఉన్న విపక్ష నేతలు తనకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారన్న మమత, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి రోజే టీఎంసీ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు.

ఓటమిని అంగీకరించిన మమత

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్న మమత, ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో బీజేపీ సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. మే 4 వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమిపాలైన మమత, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇటీవల ఆరోపించారు. అయితే, మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. దీంతో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరడానికి మార్గం సుగమం అయ్యింది. మరోవైపు, శనివారం బెంగాల్ సీఎంగా బీజేపీ నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక చైర్‌పర్సన్, బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ భ)' అని మార్చుకున్నారు. కొద్దిరోజుల క్రితం, బెంగాల్‌లో తాము బీజేపీతో పోరాడలేదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘంతో పోరాడామని మమత వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఇలాంటి ఎన్నికలను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. ప్రజాతీర్పు వల్ల కాకుండా, కుట్ర కారణంగానే తాము ఓడిపోయామని మమత అన్నారు. ఫలితాల అనంతరం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ తదితర నేతలు తనకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారని ఆమె పేర్కొన్నారు. అంతేకాదు, ఇకపై ఇండియా కూటమి బలోపేతానికి కృషి చేస్తానని మమత చెప్పారు.

బెంగాల్‌లో సువేందు ప్రభుత్వం

కాగా, బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. బెంగాల్ 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి శనివారం ప్రమాణం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఆర్.ఎన్. రవి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. 1971 తర్వాత కలకత్తాయేతర జిల్లా నుంచి సీఎం పదవి చేపట్టిన మొదటి వ్యక్తిగా సువేందు అధికారి నిలిచారు. ఒకప్పుడు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడిగా ఉన్న సువేందు అధికారి, భవానీపూర్ నియోజక వర్గంలో మమతనే ఓడించి సీఎం పగ్గాలు చేపట్టారు.

# విజయ్‌కి లైన్ క్లియర్

**-నేడు తమిళనాడు సీఎంగా ప్రమాణం**
**-మరో తొమ్మిది మంది మంత్రులు కూడా**
**-ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం**
**-13న విశ్వాస పరీక్ష 120 మంది మద్దతుతో గవర్నర్ అంగీకారం**
**-మా పథకాలను కొనసాగించండి : స్టాలిన్**

చెన్నై

ఎట్టకేలకు అన్ని రకాల అడ్డంకులు, అనిశ్చితులు తొలగి తమిళనాడు ముఖ్యమంత్రిగా నటుడు, టీవీకే అధ్యక్షులు సి.జోసెఫ్ విజయ్ ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు మరో 9మంది మంత్రులుగా ప్రమాణం చేస్తారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ కార్యక్రమం జరగనుంది. అనంతరం ఈ నెల 13లోగా అసెంబ్లీ వేదికగా విశ్వాస పరీక్ష జరగనుంది. గత కొన్ని రోజులుగా తమిళనాడులో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి దీంతో తెర పడింది. గత నాలుగు రోజులుగా వరుసగా నాలుగుసార్లు గవర్నర్‌ను కలిసిన విజయ్ శనివారం సాయంత్రానికి గ్రీన్ సిగల్ లభించింది. 234మంది సభ్యులు గల సభలో తనకు 120మంది సభ్యుల మద్దతు ఉందని పేర్కొంటూ ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిదిగా గవర్నర్ ఆర్లేకర్‌ను విజయ్ కోరారు. దాంతో రాజ్యాంగంలోని 164వ సెక్షన్ కింద ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవించిన టీవీకే చీఫ్ విజయ్ ను చీఫ్ మినిస్టర్ డిజిగేట్‌గా గవర్నర్ నియమించారు. టీవీకేకు బేషరతుగా మద్దతునిస్తున్నామని వీసీకే, ఐయూఎంఎల్



ప్రకటించిన అనంతరం విజయ్, గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఆ సమయంలో ఆయన వెంట కాంగ్రెస్, వీసీకే, సీపీఐ(ఎం), సీపీఐ, ఐయూఎంఎల్ నేతలు ఉన్నారు. ప్రస్తుతం పార్టీల బలాబలాలు : టీవీకే (108), కాంగ్రెస్ (5), సీపీఐ(ఎం)(2), సీపీఐ(2), వీసీకే(2), ఐయూఎంఎల్(2) మద్దతు ప్రకటించాయి. విజరు రెండు స్థానాల్లో గెలుపొందడంతో ఒక ఓటే వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. దీంతో, విజయ్ ను బలపరుస్తున్న ఎమ్మెల్యేల సంఖ్య 120గా ఉంది.

టీవీకే హెడ్‌క్వార్టర్స్‌లో సంబురాలు

తమ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం కాగానే పెద్ద సంఖ్యలో టీవీకే కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు పార్టీ హెడ్‌క్వార్టర్స్ బయట బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. లోక్‌భవన్‌కు వెళ్లినపుడు తమ నేతను చూసేందుకు అక్కడ కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు.

డీఎంకే పథకాలను కొనసాగించండి : స్టాలిన్

డీఎంకే ప్రభుత్వం ముందుచూపుతో, పక్కా ప్రణాళికగా అమలు చేసిన పథకాలను కొనసాగించాల్సిందిగా ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలుగుతున్న, డీఎంకే చీఫ్ ఎం.కె.స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. అవి కొనసాగిస్తే అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతారని తెలిపారు.

ఇంకా డీఎంకే కూటమిలోనే : వీసీకే చీఫ్

టీవీకేకు మద్దతునందించిన అనంతరం వీసీకే చీఫ్ తిరుమవలవన్ మాట్లాడుతూ 108 స్థానాలు సాధించిన టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు తాము అడ్డంకి కారాదని భావించామని, రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించకుండా నివారించాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీఎంకే కూటమితో తమ పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఒక రాజకీయ పార్టీగా మాకున్న స్వతంత్ర హక్కును ఉపయోగించుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనివల్ల డీఎంకేతో తమ సంబంధం దెబ్బతిన్నదన్నారు.

లోక్‌భవన్‌కు వచ్చి తిరిగి వెళ్లిపోయి...

వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు లభించిన అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరేందుకు విజరు లోక్‌భవన్‌కు వెళ్ళారు. అక్కడ ఆయనకు గవర్నర్ అపాయింట్‌మెంట్ లభించలేదు. దాంతో ఆయన వెనుదిరిగారు.

# నేడు తెలంగాణకు ప్రధాని రాక

హైదరాబాద్,

బెంగాల్‌పై ఫోకస్ చేసి మరీ కొట్టారు. నెక్స్ట్ మిషన్ సౌత్ లో భాగంగా..తెలంగాణపై బీజేపీ కాన్సంట్రేట్ చేసింది. నైజాంలోనూ కాషాయ జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత...నరేంద్ర మోదీ తొలి సభ తెలంగాణలోనే జరుగునుంది. ఈ సభా వేదికగా.. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ తెరలేపనుందా? ఇంతకు కమలనాథులతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలెవరు? మోదీ సభలో చేరికలు ఉండబోతున్నాయనే టాక్ నిజమేనా.. మైండ్ గేమా? ఆఫ్టర్ ఏ లాంగ్ టైమ్..ప్రధాని మోదీ ఈ నెల 10న తెలంగాణకు వస్తున్నారు. ఇప్పటికే ప్రధాని షెడ్యూల్ టూర్ ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 7 గంటల వరకు హైదరాబాద్‌లో టైమ్ స్పెండ్ చేయనున్నారు ప్రధాని. ఇందులో భాగంగా అధికార, పార్టీ కార్యక్రమాలు కూడా ఫిక్స్ చేశారు. పార్టీ కార్యక్రమాల వేదికగా బీజేపీని బలోపేతం చేసేందుకు సిద్ధం అవుతున్నారు. టార్గెట్ తెలంగాణ లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలంటే సాధారణ ఎన్నికల ముందు జరిగే గ్రేటర్ ఎన్నికలను సెమీ



ఫైనల్గా భావిస్తున్నాయి అన్ని పార్టీలు. గ్రేటర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో పాగా వేయడమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. ఇందుకోసం బీఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలను పార్టీలో చేర్చుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. ఇటీవల మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు బీజేపీ స్టేట్ ఆఫీస్కు రావడం పొలిటికల్ సర్కిల్స్ పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి ఢిల్లీలో నరేంద్ర మోదీని కలిశారు. దీంతో బీఆర్ఎస్ లో ఒక్కసారిగా కలకలం రేగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో సహా కమలం గూటికి చేరేందుకు రెడీ అయ్యారన్న వార్తలు వస్తున్నాయి. అయితే బీజేపీలో చేరికపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి క్లారిటీ ఇచ్చినా..వారి కుటుంబం వేస్తున్న అడుగులు బీజేపీలో చేరేలా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం బీఆర్ ఎస్ లోనూ చర్చకు దారి తీసిందంటున్నారు. నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతిరెడ్డి బీజేపీలో చేరబోతున్నారు అనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై నిర్వర్యంగా స్పందిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇక గ్రేటర్లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్ తెర లేపేందుకు సిద్ధమయ్యారట కమలనాథులు. గ్రేటర్ పరిధిలో ఉన్న ఒక్కరిద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలను చేర్చుకునేలా పావులు కదుపుతున్నారట. జీహెచ్ఎంసీ, మల్కాజ్ గిరి కార్పొరేషన్, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పాగా వేసేలా బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. నరేంద్ర మోదీ సభ వేదికగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి తీసుకోవడం ద్వారా ఆ రెండు పార్టీలకు షాక్ ఇవ్వాలనే ప్లాన్ నడుస్తోందట. మోదీ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్టేట్ బీజేపీ లీడర్లు..ఇక మోదీ సభకు ముందు, ఆ తర్వాత అన్నట్లుగా పార్టీ దూకుడు పెంచాలని డిసైడ్ అయ్యారట. కాంగ్రెస్, బీఆర్ఎస్ లో ఉన్న బలమైన నేతలను, ఆయా పార్టీల్లో ఉన్న అసంతృప్త నేతలను ఐడెంటిఫై చేసి వారిని దశల వారీగా కమలం గూటికి చేర్చుకోవాలనేది ప్లాన్ అంటున్నారు.

# స్వార్థం లేని ప్రేమ – తల్లి ప్రేమ

ప్రపంచంలో స్వార్థం లేని ప్రేమ ఏదైనా ఉంటే అది తల్లి ప్రేమ. మనిషి జీవితానికి ఆది, అంతం తల్లితోనే మొదలవుతుంది. జన్మనిచ్చి, పెంచి, మంచి చెడులు నేర్పి, జీవితంలో ముందుకు నడిపించే మహత్తర వ్యక్తి తల్లి. ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం మదర్స్ డే జరుపుకుంటారు. ఇది కేవలం ఒక పండుగ కాదు, తల్లి చేసిన త్యాగాలను గుర్తు చేసుకునే పవిత్రమైన రోజు. అమ్మ అనే చిన్న పదంలో అపారమైన ప్రేమ, త్యాగం, ఆప్యాయత, మమకారం దాగి ఉన్నాయి. తల్లి మనకు మొదటి గురువు, మొదటి స్నేహితురాలు, మొదటి దేవత. భారతీయ సంస్కృతిలో తల్లికి అత్యున్నత స్థానం ఇచ్చారు. మాతృదేవో భవ అని వేదాలు చెప్పాయి. దేవుణ్ణి చూడకపోయినా తల్లిని చూస్తే దేవుణ్ణి చూసినట్టే అని పెద్దలు అంటారు. తల్లి మనకు సంస్కారం, నీతి, మంచితనం నేర్పుతుంది. నేటి సమాజంలో తల్లి పరిస్థితి మారిపోయింది. పిల్లలు ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళిపోవడంతో తల్లిదండ్రులు ఒంటరిగా జీవించాల్సిన పరిస్థితి వస్తోంది. వృద్ధాశ్రమాల్లో తల్లులు జీవించడం బాధాకరం. చిన్నప్పుడు పిల్లల కోసం జీవితాన్ని అంకితం చేసిన తల్లులు వృద్ధాప్యంలో



ఒంటరితనంతో బాధపడటం సమాజానికి మంచిది కాదు. ఉద్యోగినిగా నేటి తల్లి ఇంటి పనులతో పాటు ఉద్యోగ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తోంది. అయినప్పటికీ పిల్లల పట్ల ప్రేమలో ఎలాంటి మార్పు ఉండదు. అందుకే నేటి తల్లులు మరింత గౌరవానికి అర్హులు. తల్లిని గౌరవించడం అంటే కేవలం ఒక రోజు మదర్స్ డే జరుపుకోవడం కాదు, ప్రతిరోజూ ఆమె భావాలను అర్థం చేసుకొని ప్రేమతో చూసుకోవడం. తల్లితో ప్రేమగా మాట్లాడటం, ఆమె ఆరోగ్యం చూసుకోవడం, ఇంటి పనుల్లో సహాయం చేయడం, వృద్ధాప్యంలో తోడుగా ఉండడం నిజమైన ఆచరణ. తల్లి లేని జీవితం వెలుగు లేని దీపంలాంటిది. తల్లి ప్రేమకు ధర లేదు, కొలత లేదు. ఆమె చేసిన త్యాగాలకు ప్రతిఫలం ఇవ్వలేము. కానీ ఆమెను ప్రేమతో చూసుకోవడం ద్వారా కృతజ్ఞత చూపవచ్చు. తల్లి చిరునవ్వే కుటుంబానికి ఆనందం. ప్రతి రోజు తల్లిని గౌరవిస్తూ ప్రేమించడం నిజమైన మదర్స్ డే.

**వ్యాసకర్త**
వేల్పుల కవిత మహేందర్
9912775834



# ఈ నెల 15వ తేదీన గ్రామీణ బంద్‌కు ఏఐఏడబ్ల్యూ పిలుపు

**మానకొండూర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, వి.బి.రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తేదీన జరగనున్న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్ పిలుపునిచ్చారు. ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పనుల్లో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవని, గత రెండు నెలలుగా చేసిన పనికి చెల్లింపులు జరగలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాలను తీసుకువచ్చి




కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తోందని, నిధులను 100 శాతం నుండి 60 శాతానికి తగ్గించడం వల్ల సమస్యలు మరింత పెరిగాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ బంద్‌ను విజయవంతం చేసి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని బి.ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుంకర సంపత్, జిల్లా నాయకులు బీసా రాజు తదితరులు పాల్గొన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఏడబ్ల్యూ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రజల సంపూర్ణ మద్దతుతో కరీంనగర్ బంద్ విజయవంతం



**కరీంనగర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన కరీంనగర్ బంద్‌కు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ విజయవంతం చేశారు. రైతులు, కార్మికులు, వ్యాపారులు, ట్రేడ్ అసోసియేషన్లు, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని తమ లావాదేవీలు, వ్యాపార కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేశారు. నిన్న బంద్‌ను విఫలం చేస్తామని ధైర్యంగా ప్రకటనలు చేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఈరోజు ప్రజల్లో కనిపించలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజల మద్దతుతో బంద్ విజయవంతం కావడంతో వారు మౌనం పాటించారని తెలిపారు. ప్రజల ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే బంద్ నిర్వహించామని, ప్రజలు అర్థం చేసుకుని సహకరించారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బంద్‌ను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని కాంగ్రెస్, బీజేపీ గ్రహించారని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులను ఉదయం నాలుగు గంటల నుంచే అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రసమయి బాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో పాటు అనేక మంది నాయకులు, కార్యకర్తలను నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. బంద్ విజయవంతం చేయడంలో పాల్గొన్న ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో బోరు మంజూరుతో నీటి సమస్య పరిష్కారం

**కరీంనగర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ 39వ డివిజన్ పోచమ్మవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నీటి సమస్యలు తీర్చబడ్డాయి. పాఠశాలలో తక్షణమే నీటి అవసరాలను తీర్చేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించి బోరు మంజూరు చేశారు. ఈరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆ బోరు బావిని ప్రారంభించారు. పాఠశాల సమస్యను విన్న వెంటనే పరిష్కరించినందుకు స్థానికులు బండి సంజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల నీటి సమస్యలు పరిష్కరించడంతో విద్యార్థులు, ఉపాధ్యయులు ఆనందం వ్యక్తం చేశారు.



# ఆడబిడ్డ పెళ్లికి 50 వేల రూపాయల సహాయం

**తలకొండపల్లి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చీపునంతల గ్రామంలో మద్దూరి సువర్ణ వెంకటయ్య కుమార్తె శాలిని వివాహానికి సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, నాయకుడు మాలే రవీందర్ రెడ్డి కలిసి



రూ.50,000 అందజేశారు. సర్పంచ్ లక్ష్మమ్మ మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలోని నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం చేస్తాను" అని తెలిపారు. శాలిని తల్లిదండ్రులు సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుజ్జుల మహేష్, బండి రఘుపతి, వంకూరి శ్రీరామ్, గోస్కి శ్రీశైలం, ఎర్ర వెంకటరాజు రెడ్డి, గుమ్మడి పెంటయ్య, బత్తుల మల్లేష్ గౌడ్, కాశీం బాబు, శేఖర్, నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.


# రూ.82 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**పెద్దపల్లి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి మండలం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రూ.82 కోట్లతో 12.1 కిలోమీటర్ల పొడవున బైపాస్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణం కీలకమని, అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి జరుగుతోందని, బస్సు డిపో, జిల్లా కోర్టు భవనం, డబుల్ లైన్ రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, వాటర్ ట్యాంకులు, సెంట్రల్ లైటింగ్, దేవాలయాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. పెద్దకల్వల నుండి నిట్టూరు, చందపల్లి మీదుగా అప్పన్నపేట వరకు డబుల్ లైన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్‌తో కూడిన బైపాస్ నిర్మాణం ప్రారంభించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు, స్థానిక సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి అభివృద్ధికి బైపాస్ రోడ్డు నిర్మాణం మరో మైలురాయిగా నిలవనుంది.

# కల్లుగీతా కార్పొరేషన్ చైర్మన్‌గా చంద్రశేఖర్ గౌడ్ నియామకం

**గంగాధర, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గానికి చెందిన మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంచే కల్లుగీతా సహకార పారిశ్రామిక సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా నామినేట్ అయ్యారు. ఈ సందర్భంగా గంగాధర మండలంలో ఆయనను జగిత్యాల జిల్లా కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ ప్రచార కార్యదర్శి కోరెపు శ్రీకాంత్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్



మాట్లాడుతూ రాష్ట్రంలోని కల్లుగీతా కార్మికుల సంక్షేమం కోసం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ గౌడ్ కృషి చేయాలని కోరారు. కల్లుగీత వృత్తిని కాపాడి ఆధునిక పద్ధతులతో కార్మికులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం అభివృద్ధికి సహకరించాలని ఆయన అభిలషించారు. కల్లుగీతా కార్మికుల సంక్షేమం కోసం కొత్త చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ కృషి చేయాలని గౌడ సత్రం నాయకులు ఆకాంక్షించారు.


# హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి



**కరీంనగర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హనుమాన్ జయంతి సందర్భంగా మే 12న జరగనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ కరీంనగర్ టౌన్ 39వ డివిజన్‌లో బీజేపీ కార్పొరేటర్ మాసం గణేష్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ రోజు గడప గడప తిరుగుతూ ప్రజలను కలుసుకుని, కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో హిందూ బంధువులు స్వచ్ఛందంగా పాల్గొని హిందువుల ఐక్యతను చాటాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. హిందూ ఏక్తా యాత్ర విజయవంతం కావాలని బీజేపీ శ్రేణులు ప్రజలను కోరుతున్నారు.

## విద్యా వారోత్సవాలను విజయవంతం చేయండి
**- ఎంఈఓ నరేంద్ర చారి**

**ఎలిగేడు, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు ఎలిగేడు మండలంలో జరగనున్నాయి. మండల విద్యాధికారి నరేంద్ర చారి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం పాల్గొని ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలి" అని సూచించారు.


విద్యాధికారి నరేంద్ర చారి

# వడ్ల కొనుగోలు కేంద్రంలో అవకతవకలు

**- తీవ్ర ఆందోళనలో రైతులు**



**హుస్నాబాద్ , మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : కోహెడ మండలంలోని పెద్ద సముద్రాల గ్రామ వడ్ల కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కోత కోసి వడ్లు ఆరబెట్టిన రైతులకు వరుస క్రమంలో బార్ధాన్ ఇవ్వకుండా, ఇష్టానుసారంగా పేర్లు నమోదు చేసి వడ్లు కాంట పెట్టడం వల్ల రైతులకు నష్టం జరుగుతోందని వారు ఆరోపించారు. రైతులు గుండ శంకరయ్య, గుండ బాలయ్యతో పాటు పలువురు, తాము ముందుగా వడ్లు ఆరబెట్టినా చివరన బార్ధాన్ ఇచ్చి, చివరన కోసిన రైతులకు మొదట బార్ధాన్ ఇచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం ఇవ్వకుండానే, ఫోన్ చేయకుండానే ఇష్టానుసారంగా వడ్లు కాంట పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని పునర్ పరిశీలించి, వరుస క్రమంలో మళ్లీ రైతుల పేర్లను నమోదు చేసి అవకతవకలకు తావు లేకుండా చూడాలని భారత రాష్ట్ర సమితి నాయకుడు చింతకింది సింగరయ్య డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే అవకతవకలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. లారీల కొరత, వర్షాలతో రైతులు అవస్థలు పడుతుండగా కొనుగోలు కేంద్రంలో అవకతవకలు మరింత ఇబ్బందులు పెంచుతున్నాయి.

# పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం



**రామడుగు, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రామడుగు మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలో అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, ఆయనపై నిరాధార ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు అర్హత లేదని విమర్శించారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకున్నారని మేము చెబుతున్నాం, దాన్ని నిరూపించే ధైర్యం బీఆర్ఎస్ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. పాడి కౌశిక్ రెడ్డి గతంలో కూడా మాజీ గవర్నర్ తమిళిసైపై అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తుచేసి, మహిళల పట్ల, అధికారుల పట్ల మర్యాద లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కూడా కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు దాడులకు ప్రతి దాడులు చేస్తారని హెచ్చరించిన ప్రభాకర్ యాదవ్, కేసీఆర్ కుటుంబం మెప్పు కోసం మాట్లాడే బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముందు నిలబడలేరని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దురుశెట్టి రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బద్దం లక్ష్మారెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షుడు దయ్యాల రాజకుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బండి సంజయ్‌పై విమర్శలు చేస్తే ఊరుకోమని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక లైఫ్ మెంబర్‌షిప్ డ్రైవ్



**కరీంనగర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా లో ప్రత్యేక లైఫ్ మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) డాక్టర్ అశ్విని తానాజీ వకడే ఐఏఎస్, ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక లైఫ్ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైఫ్ మెంబర్‌షిప్ స్పెషల్ డ్రైవ్ ఇన్‌చార్జ్ జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, కమిటీ సభ్యుడు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు లైఫ్ మెంబర్‌షిప్ తీసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ విజ్ఞప్తి చేసింది.

## మోదీ సభ విజయవంతం

# చేయాలని బీజేపీ పిలుపు



**కరీంనగర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి తెలంగాణకు రానున్నారు. ఈ నెల 10వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ శ్రేణులు పిలుపునిచ్చారు. కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద సభకు తరలివెళ్లే వాహనాల పోస్టర్‌ను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మోదీ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని, ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని సూచించారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రధాని మోదీ సభ విజయవంతం అయితే తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ గాలి వీచే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్లు వంగల పవన్ కుమార్, తోట అనిల్, కన్న కృష్ణ, సర్దార్ బల్బీర్ సింగ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, దండు కొమురయ్య, మండల అధ్యక్షులు, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మోదీ సభను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు.

# మిర్యాలగూడలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణ ప్రజల దశాబ్దాల ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముమ్మర చర్యలు చేపట్టారు. శనివారం రాత్రి సాగర్ రోడ్డుపై నిర్మిస్తున్న కొత్త డివైడర్ల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక సీఐలు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి రహదారి పరిస్థితులను పర్యవేక్షించి, గత నాలుగు రోజులుగా మారుతున్న ట్రాఫిక్ గమనగమనాలను విశ్లేషించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అదనపు సిబ్బంది అవసరమని గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే జిల్లా ఎస్పీతో మాట్లాడి మిర్యాలగూడకు అదనపు పోలీస్ సిబ్బందిని కేటాయించాలని కోరారు. ప్రజలకు జరిమానాలు విధించడం కాకుండా, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపకుండా చూడాలని, వ్యాపారస్తులు నిర్దేశిత పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, ప్రజల క్షేమమే మా ప్రాధాన్యత. ట్రాఫిక్ రద్దీని తగ్గించి సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలు కూడా నిబంధనలను పాటించి సహకరించాలి" అని అన్నారు. నేషనల్ హైవే నిబంధనలు, పట్టణ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపడుతున్న ఈ చర్యలు భవిష్యత్తులో మిర్యాలగూడ రూపురేఖలను మార్చుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బొమ్మ శ్రీరామ్‌ను అభినందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకంపై టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని శ్రీరామ్ నివాసానికి వెళ్లిన కవ్వంపల్లి, ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి, సభ్యుడు, ఏపీ హౌజ్ ఫెడ్ డైరెక్టర్, మున్నూరు కాపు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్, రాష్ట్ర మున్నూరు కాపు అపెక్స్ కమిటీ సభ్యునిగా శ్రీరామ్ అందించిన సేవలకు గుర్తింపుగానే ఈ పదవి లభించిందని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్రస్థాయిలో కీలక నాయకులతో సత్సంబంధాలు కొనసాగించడం కూడా పదవి రావడానికి కారణమని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే, దివంగత బొమ్మ వెంకటేశ్వర్ మూడు దశాబ్దాలపాటు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించారని, ఆయన బాటలోనే శ్రీరామ్ ప్రజాసేవ కొనసాగించాలని కవ్వంపల్లి హితవు పలికారు. తండ్రి స్ఫూర్తితో సామాజిక సేవ కొనసాగించాలని, మున్నూరు కాపు వర్గ అభివృద్ధికి కృషి చేయాలని కవ్వంపల్లి సూచించారు.

## కరీంనగర్ బంద్‌కు వెళ్తున్న

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు






**కరీంనగర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ బంద్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. తిమ్మాపూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులను అర్ధరాత్రి నుంచే అదుపులోకి తీసుకోవడాన్ని రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా అక్రమ అరెస్టులు జరగడం కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్‌ను అణచివేయడానికి చేస్తున్న కుట్రలో భాగమని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష స్వరాలను అణచివేయాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. వెంటనే నిర్బంధ రాజకీయాలకు ముగింపు పలికి అరెస్టయిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గన్నేరువరం మండలంలో కూడా బంద్‌కు బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమని, కానీ బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేయడం, బంద్‌కు బయలుదేరిన నాయకులను అరెస్టు చేయడం సరైన చర్య కాదని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనల్లో అలుగునూర్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బొంగాని రమేష్ గౌడ్, కనపర్తి చంద్రశేఖర్, గొల్లపల్లి రవి, గంప మహేష్, సమ్మెట అనిల్, బొడ్డు శ్రీనివాస్ తదితరులు అరెస్టయినట్లు సమాచారం. కరీంనగర్ బంద్ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు ప్రజాస్వామ్యంపై దాడిగా ప్రతిపక్షం విమర్శిస్తోంది.

# హైదరాబాద్‌కు ప్రధాని మోదీ రాక

**-నాగోల్‌లో ఘనంగా ప్రత్యేక హారతి కార్యక్రమం**



**న్యూఢిల్లీ మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మన మోదీ గారు మూడవ సారి ప్రధానిగా ఎన్నికైన తర్వాత ఆపరేషన్ సింధూర్ ఆపరేషన్ బెంగాల్ తర్వాత మొదటిసారిగా హైదరాబాద్ కి విచ్చేస్తున్న సందర్భంగా నాగోల్ ఇంద్రప్రస్థ కాలనీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక హారతి కార్యక్రమం శ్రీ కాలంశెట్టి లయ హరిబాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. దీనికి అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ గారు సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ గారు ఐలయ్య గారు మరియు దాదాపుగా 60 మంది మహిళాభిమానులు దాదాపుగా 100 కార్యకర్తలు హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

-ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.
-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.
-రివ్యు మిటింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్.






**దేవరకొండ మే 09. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
యాసంగి ధాన్యం కొనుగోలుపై దేవరకొండ పట్టణంలో ఆర్.డి.ఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ , ఆర్ డి ఓరమణా రెడ్డి ,రైస్ మిల్లర్స్, ట్రాన్స్ పోర్ట్ ,మరియు తహసీల్దార్ లతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ రివ్యూ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, రవాణా (లారీలు), గన్నీ బ్యాగుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు. రైతుల నుండి అధిక తూకం తూయకుండా, వెంటనే లారీలు పంపి ఎగుమతులు వేగవంతం చేయాలని కోరారు.యాసంగి ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిట్టచివరి రైతు వరకూ న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై ఎమ్మెల్యే బాలు నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
దేవరకొండలో ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికిప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.70లారీలతో పాటు మరో 30 లారీలు అదనపుగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటలో గింజ కటింగ్ లేకుండా చేస్తూ సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ అందించి రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.ఈ కార్యక్రమంలో కలెక్టర్ చంద్ర శేఖర్ , అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్ డి ఓ రమణా రెడ్డి, డి ఎస్ ఓవెంకటేశ్వర్లు, డి ఎమ్ సివిల్ సప్లయ్, పిఏసియస్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, కొండ్ర శ్రీశైలం యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,రైస్ మిల్లర్ అసోసియేషన్,యువ నాయకులు శ్రీకాంత్ యాదవ్, సర్పంచ్ బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజం ఒక శక్తి
# వంతమైన నెట్వర్క్

మనిషి నిజ జీవితంలో నెట్వర్క్ ప్రాముఖ్యతను, గమనించినట్లయితే మనిషి ,పుట్టుక నుండి చివరి క్షణం వరకు ,నెట్వర్క్ మధ్యనే జీవిస్తున్నారు.
కుటుంబం స్నేహితులు, పాఠశాల, ఉద్యోగం, వ్యాపారం ,ఇలా ప్రతి దగ్గర నెట్వర్క్ ను ఏర్పరచుకుంటాడు. నెట్వర్క్ లో జీవిస్తాడు ఏ మనిషి ఒంటరిగా బ్రతకలేడు, ఎదగలేడు .
సంబంధాలు, పరిచయాలు, సహకారాలు ,అనేవి మనిషి బ్రతకడానికి, ఎదగడానికి, ఉపయోగపడే కారకాలు .ఈ కారకాలు ఎదుగుదలకు, అసలు బలం. ప్రతి మనిషి జీవితంలో రెండు పాత్రలు ఉంటాయి. ఒకటి: నెట్వర్క్ రెండోది :కస్టమర్ నెట్వర్క్ మీద ఒక అవగాహన ఏర్పడింది. ఇప్పుడు కస్టమర్ గురించి తెలుసుకుంటే ,నెట్వర్క్ కి కస్టమర్ కి ఉన్న తేడా గురించి పూర్తిస్థాయిలో తెలుసుకుంటే జీవితంలో ఎదుగుదలకు దారి స్పష్టంగా కనిపిస్తుంది. కస్టమర్ తనకు వస్తున్న ఆదాయం నుండి వస్తువులు కొనుగోలు చేయడం, పని చేస్తూ చేస్తున్న పనికి పరిధి, పరిమితి ఉంటుంది .నిర్దిష్ట సమయం మేరకే పని చేస్తూ ఉంటాడు. వ్యక్తిగత ఎదుగుదల ,కుటుంబ అభివృద్ధి, నెమ్మదిగా ఉంటుంది సమాజంలో తక్కువ పరిచయాలు ఉంటాయి. సాధారణమైన జీవనశైలితో జీవిస్తూ భవిష్యత్తు కూడా ఖర్చులతో కొనసాగుతుంది.
**నెట్వర్కు**:సంబంధాలే సంపద నెట్వర్క్ నే బలంగా భావించి పనిచేస్తారు . ఖర్చులను కూడా ఆదాయ వనరులుగా మలుచుకొని టీం తో పనిచేస్తూ, సమిష్టి పని టీం సభ్యుల కి ఆదాయాన్ని అందించే శిక్షణ బాధ్యత తీసుకుంటు, వ్యక్తిగత అభివృద్ధి, టీము అభివృద్ధి వేగంగా జరుగుతుంది. విస్తృతమైన పరిచయాలు ఏర్పరచుకుంటాడు నాయకత్వం గుర్తింపు ఆదాయ వనరులను సంపదగా మలుచుకుంటాడు నెట్వర్క్ ని వేస్టేజ్ కి అన్వయించుకునే మార్గం గమనించినట్లయితే చాలామంది ప్రతిరోజూ ఏదో ఒక కంపెనీ ప్రొడక్ట్స్ వాడుతున్నారు. అంటే వాళ్లు ఇప్పటికీ కస్టమర్లు ,కానీ వేస్టేజ్ లోకి మారడంలో ప్రత్యేకత ఏమిటంటే మంచి ప్రొడక్ట్స్ వాడుకోవచ్చు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఇదే విషయాన్ని ఇతరులతో పంచుకుంటే ఒక నెట్వర్క్ ను నిర్మించుకోవచ్చు. వాళ్లు జీవితాల్లో ఆరోగ్యం పై అవగాహన కల్పించడం వాళ్లకు ఆదాయం వచ్చే మార్గాలను చూపించగలరు. కలిసిఎదగడం . 'వేస్టేజ్ కేవలం అమ్మకాల వ్యవస్థ కాదు- మనుషులను కలిపి అభివృద్ధి వేదిక"
ఒక కస్టమర్ నెట్వర్కర్ గా మారే విధానం ప్రొడక్ట్స్ వాడుతాడు ,ఫలితాన్ని చూస్తాడు ఇతరులతో షేర్ చేస్తాడు, టీం ఏర్పడుతుంది .నెట్వర్క్ ద్వారా ఆదాయం వస్తుంది ఈ రోజుల్లో డిగ్రీల కంటే కమ్యూనికేషన్ మరియు నెట్వర్క్ చాలా ముఖ్యమైనది .



నెట్వర్క్ ను చాలా శక్తివంతమైనదిగా భావించవచ్చు ,ఒకరితో మాట్లాడితే ఒక అవకాశం. పది మందితో కలిస్తే పది అవకాశాలు. 100 మందితో కలిస్తే జీవితంలో మార్పు.
2004 జూన్ రెండో తారీఖు భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి లినెట్వర్క్ కంపెనీ వేస్టేజ్లి ద్వారా లాభాలు
అదనపు ఆదాయం, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, టైం ఫ్రీడం, గుర్తింపు ,గౌరవం ,ఇతరులకు సహాయం చేసి అవకాశం.
ప్రతి మనిషి జీవితాంతం కస్టమర్ గా ఉండవచ్చు, లేదా తన జీవితాన్నే మార్చే నెట్వర్కర్ గా ఎదగవచ్చు. కస్టమర్ ఖర్చు చేస్తాడు. నెట్వర్క్ భవిష్యత్తును నిర్మించుకుంటాడు .
లిసంబంధాలే సంపద నెట్వర్క్ నిజమైన బలం లిజీవిత సత్యం ఏంటంటే మనిషి సంపాదించుకునేది డబ్బు వల్ల కాదు, తాను నిర్మించుకున్న నెట్వర్క్ వల్ల.

**కామేపల్లి లక్ష్మయ్య.**
**సామాజిక విశ్లేషకులు.**



# ఆటో-- బైక్ ఢీకొని పలువురికి గాయాలు

**కరీంనగర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ రేకుర్తి మండలంలోని కాలోజి నగర్ కమాన్ వద్ద ఈరోజు ఆటో మరియు బైక్ ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడ్డారు. బైక్‌పై వెళుతున్న ప్రయాణికుడు తీవ్రంగా గాయపడగా, అతనికి తలకు గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, రహదారిపై వాహనాలు వేగంగా నడపడం ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి ప్రజలు గాయపడిన వారిని బయటకు తీసి అంబులెన్స్‌కు సమాచారం అందించారు.కాలోజి నగర్



వాసి అయిన బాధితుడు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. వైద్యులు ఆయన పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు మాట్లాడుతూ, కాలోజి నగర్ కమాన్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం, రహదారి ఇరుకుగా ఉండడం తరచూ ప్రమాదాలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు విస్తరణ చేపట్టాలని వారు కోరుతున్నారు. కాలోజి నగర్ కమాన్ వద్ద రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జెండా- మజీద్ రోడ్ విస్తరణపై అయోమయం



**పెద్దపల్లి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి జెండా నుండి మజీద్ వరకు రోడ్ విస్తరణపై ప్రజల్లో అయోమయం నెలకొంది. కలెక్టర్, ఎమ్మెల్యేలు రోడ్డును 80 పీట్లు వెడల్పు చేయాలని నిర్ణయించినప్పటికీ, మున్సిపల్ అధికారులు 66 పీట్లకు పరిమితం చేశారు. వ్యాపారవేత్తలు, కామర్స్ అసోసియేషన్ యజమానులు మాత్రం 50 పీట్లకే పరిమితం చేయాలని పట్టుబడుతున్నారు.మున్సిపల్ కమిషనర్, చైర్మన్ వ్యాపారవేత్తలకు సమయం ఇచ్చినా, ఇంజనీరింగ్ అధికారులు ఇరువైపులా 66 పీట్లు కొలతలు వేసి మార్కింగ్ చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది.ప్రజలు, మహిళలు, వాహనదారులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు రోడ్డు విస్తరణను వెంటనే చేపట్టి ట్రాఫిక్ సమస్యలు, పాదచారుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఉత్సవాలు, పండగలు, ర్యాలీలు జరిగే సమయంలో రహదారి ఇరుకుగా ఉండడం వల్ల తీవ్ర సమస్యలు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు, వ్యాపారవేత్తలు, స్థానిక నాయకులు కలసి జిల్లా కేంద్రంలోని జెండా--మజీద్ రోడ్ విస్తరణను త్వరితగతిన పూర్తి చేసి డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# చిత వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- హెడ్‌మాస్టర్ పార్వతులు**



**మాడుగుల, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పీఎం శ్రీ జడ్‌పిహెచ్ఎస్ ఇర్విన్ పాఠశాలలో మే 11 నుండి మే 25 వరకు ఉచిత వేసవి శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్వతులు తెలిపారు.ఈ శిబిరంలో 100 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని, తల్లిదండ్రుల అంగీకార పత్రంతో మే 11న రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు మాత్రమే ప్రవేశం లభిస్తుందని వివరించారు.ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, ఇందులో విద్యార్థులకు సృజనాత్మకత, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్, కథా విన్యాసం, కుట్లు--అల్లికలు, భారతీయ భాష ఉత్సవాలు, క్విజ్ పోటీలు, స్థానిక ఆటల పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. అదనంగా కంప్యూటర్ విద్యలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ ఈ వేసవి శిబిరంలో ఉచితంగా పాల్గొని జీవన నైపుణ్యాలు పొందవచ్చని హెడ్‌మాస్టర్ పార్వతులు స్పష్టం చేశారు.ఈ శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వేపూరి గ్రామంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహించిన ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న ఆయన, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆలయ అభివృద్ధి కోసం రూ.1,50,000 చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా గ్రామ సమాజానికి ఐక్యతకు ప్రతీకలు. వాటి అభివృద్ధి మనందరి బాధ్యత. పవిత్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం నాకు ఎంతో ఆనందం. ఆలయ అభివృద్ధికి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాను" అని పేర్కొన్నారు.గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయన సహకారం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, "స్వామి ఆశీస్సులతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఎల్లప్పుడూ గ్రామానికి తోడుగా ఉండాలని" ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద బాలయ్య, గానుగట్ల సత్యం, వెంకటయ్య, చిన్న బాలయ్య, పెద్ద లక్ష్మయ్య, కురుమయ్య, చిన్న వెంకటయ్య, గద్ద సాయిలు, చిన్న లక్ష్మయ్యతో పాటు గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మకు శత కోటి వందనాలు



అమ్మే నా దైవం
అమ్మకు శతకోటి వందనాలు
అమ్మను మించిన ప్రేమ మరొకటి లేదు
అవనిలో దైవం లాంటి అమ్మ

అమ్మ ఒడిలోనే మన భాష
ప్రపంచనికి పరిచయం చేసేది అమ్మ
అమ్మ ను మించిన దైవం లేదు
ఆత్మ గాళ్ళు అమ్మ

అనురాగం ఆప్యాయత పంచే అమ్మ
అమ్మ కు గుండెల్లో గుడి కట్టాలి
అమ్మది ఆకాశమంతా ప్రేమ
సృష్టి కి అమ్మ మూలం

అమ్మ ఎన్ని జన్మలెత్తినా  ని ఋణం తీర్చలేను
ఒతల్లి నీజోల పాటే మధురం
అవనిలో అమ్మ ప్రేమే గొప్పది!!

**రచన**

దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట జిల్లా
చరవాణి : 9963701294



# తెలంగాణలో "కూర్చునే హక్కు" చట్టం తీసుకురావాలి

-మాల్స్, షోరూమ్స్ ఉద్యోగుల ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వ బాధ్యత
-కేరళ తరహాలో ప్రత్యేక చట్టం అమలు చేయాలని నరేష్ దండు విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలోని షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు, ఆభరణాల షోరూమ్స్‌లలో పనిచేస్తున్న సేల్స్ సిబ్బంది తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పర్యావరణ పరిరక్షణ సమితి -- చెట్టు అమ్మ చైర్మన్ నరేష్ దండు పేర్కొన్నారు. గంటల తరబడి నిరంతరం నిలబడి విధులు నిర్వర్తించాల్సి రావడం వల్ల యువత ఆరోగ్యం క్షీణిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో నరేష్ దండు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అనేక మాల్స్, పెద్ద పెద్ద వస్త్ర దుకాణాలు, బంగారు ఆభరణాల షోరూమ్స్‌లలో పనిచేస్తున్న మహిళా, పురుష ఉద్యోగులు ఉదయం నుంచి రాత్రి వరకు కూర్చోకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. యాజమాన్యాలు కనీసం కూర్చునేందుకు ఒక చిన్న కుర్చీ కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. దీని కారణంగా కాళ్ల నొప్పులు, మోకాళ్ల సమస్యలు, నడుము నొప్పులు, రక్తనాళాల వాపు వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని వివరించారు.

**కేరళను ఆదర్శంగా తీసుకోవాలి**

కేరళ ప్రభుత్వం రెండువేల పందొమ్మిదిలో అమలు చేసిన "కేరళ షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ సవరణ చట్టం" ద్వారా ఉద్యోగులకు "కూర్చునే హక్కు"ను చట్టబద్ధం చేసిందని నరేష్ దండు గుర్తు చేశారు. ఆ చట్టం ప్రకారం ప్రతి దుకాణంలో సేల్స్ సిబ్బందికి తగిన కూర్చునే



సౌకర్యం కల్పించడం తప్పనిసరి అయ్యిందన్నారు. ఈ నిర్ణయం తర్వాత అక్కడి ఉద్యోగుల్లో ఆరోగ్య సమస్యలు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు.

**తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి**

తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, తెలంగాణలో కూడా వెంటనే "కూర్చునే హక్కు" చట్టాన్ని అమలు చేయాలని నరేష్ దండు కోరారు. కార్మిక శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా మాల్స్, షోరూమ్స్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఉద్యోగులకు కూర్చునే సౌకర్యం కల్పించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మంత్రులు సీతక్క,కొండా సురేఖ తదితరులు కూడా ఈ సమస్యపై స్పందించి, అసెంబ్లీలో చర్చించి ప్రత్యేక చట్టం తీసుకురావడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. "కూర్చోవడం అనేది ఉద్యోగుల హక్కు. అది యాజమాన్యాలు ఇచ్చే దానం



కాదు. గంటల తరబడి నిలబెట్టి పని చేయించడం మానవ హక్కుల ఉల్లంఘనతో సమానం" అని నరేష్ దండు స్పష్టం చేశారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పించాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్ రెడ్డి




**కల్వకుర్తి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం కంటే, బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉంది" అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. "విభజన చట్టంలోని హామీలు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా వంటి వాగ్దానాలు నెరవేర్చలేదు. ఇతర రాష్ట్రాలకు ఎక్కువ నిధులు ఇస్తూ, తెలంగాణకు తక్కువ కేటాయించడం కేంద్రం వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది" అని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినందుకు బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రత్యేకంగా పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ప్రకటించడం రేపటి ప్రధాని పర్యటనలో జరగాలి" అని విజ్ఞప్తి చేశారు.

# కల్వకుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రభుత్వ వైద్యుడు విజయ్‌కుమార్ మృతి





**కల్వకుర్తి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి పట్టణంలోని జడ్చర్ల--కోదాడ జాతీయ రహదారిపై సీబీయం కాలేజీ దగ్గర శనివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ్‌కుమార్ ప్రాణాలు కోల్పోయారు. కారు, ప్రైవేట్ స్కూల్ బస్సు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆయన తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించినప్పటికీ వైద్యులు కాపాడలేకపోయారు. ప్రతిరోజు లాగే ఉదయం అక్షరవణంలో ఇండోర్ షటిల్ గేమ్ ఆడేందుకు వెళ్తూ ఈ ప్రమాదం జరిగింది. కల్వకుర్తిలో మంచి పేరు సంపాదించిన విజయ్‌కుమార్ అకాల మరణం పట్ల పేషెంట్లు, ప్రజలు, స్నేహితులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆయన పనిచేసిన అదే ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం జరగడంతో తోటి వైద్యులు, సిబ్బంది శోకసముద్రంలో మునిగిపోయారు.

# దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్,బీజేపీ

- వొడితల ప్రణవ్




**హుజురాబాద్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ బంద్ పిలుపు వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటో బీఆర్ఎస్ నాయకులు స్పష్టంచేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు లోలోపల ఒప్పందం కుదుర్చుకొని పైకి వ్యక్తిగత విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ బంద్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదని, వ్యక్తిగత బలప్రదర్శన కోసం మాత్రమే చేస్తున్నారని మండిపడ్డారు. బండి సంజయ్, కౌశిక్ రెడ్డి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని, సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేయడం సబబుకాదని అన్నారు. కౌశిక్ రెడ్డి హుజురాబాద్‌లో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కరీంనగర్‌లో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ అధికార దాహంతో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని, ఆయనలో ఫ్రస్టేషన్ స్పష్టంగా కనిపిస్తోందని ప్రణవ్ పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి, కేటీఆర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ బేషరతుగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేసి, సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, పార్టీ డైరెక్టర్లు, ఉపాధ్యక్షులు, జిల్లా ప్రతినిధులు, మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. బంద్ పిలుపు ప్రజా సమస్యల కోసం కాదని, బీఆర్ఎస్--బీజేపీ దిగజారుడు రాజకీయాల సంకేతమని కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ విమర్శించారు.

## యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ & లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ ఏర్పాటు



**ఉప్పల్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ అండ్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ సభ్యులకు నియామక పత్రాలను ఏసీపీ వై. వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "రాజ్యాంగంలో పొందుపరిచిన మానవ హక్కుల పరిరక్షణ, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అసోసియేషన్ ఏర్పాటుచేయడం సమాజానికి ఎంతో అవసరం. ముఖ్యంగా మహిళలు బాధ్యతలు చేపట్టడం గొప్ప విషయం. కుటుంబాల్లో భార్య--భర్తల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అలాంటి సందర్భాల్లో రెండు వైపుల వాదనలను విని తగిన న్యాయం చేయాలి" అని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు డి. కమలాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొరాజ్ ఫాతిమా, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు మీనా, ప్రధాన కార్యదర్శి ఈదుల రేణుక, మహిళా యువజన అధ్యక్షురాలు ఎల్లంకి పూజిత, డివిజన్ అధ్యక్షులు సత్యవతి, సుధాకర్, పల్లవి, సంధ్య, ఘట్కేసర్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్తో పాటు పోలీస్ అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.



యూనివార్సల్ హ్యూమన్ రైట్స్ ఆండ్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఈదుల రేణుక కు శుభాకాంక్షలు తెలుపుతున్న బోడుప్పల్ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్పల శ్రీధర్,అసోసియేషన్ సభ్యులు.

## నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతం చేద్దాం

**- మిద్దె సుదర్శన్ రెడ్డి**



**మహేశ్వరం, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జాతీయ కిసాన్ మోర్చా కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు.మహేశ్వరం మండల కేంద్రం నుండి సుమారు 1500 మందిని సభకు తరలిస్తున్నామని ఆయన తెలిపారు. పరేడ్ గ్రౌండ్లో జరుగనున్న ఈ సభలో మహేశ్వరం మండల అధ్యక్షుడు యాదేశ్, జిల్లా బీజేపీ నాయకులు, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్, పాండు నాయక్, దేవేందర్ నాయక్, బస్సు రఘు, ప్రకాశ్, మహేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

## మే 24న ఎల్బీనగర్ లో బీసీ ప్రభంజనం మహాసభ...

**- మధుయాష్కీ గౌడ్ ను ఆహ్వానించిన బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ..**

**ఎల్బీనగర్, మే 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

బీసీ ప్రభంజనం సభకు హాజరు కావాలని మాజీ ఎంపీ ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్ ను ఆహ్వానించిన బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ. ఈ మేరకు మధుయాష్కీ గౌడ్ ను శనివారం కలిసిన సత్యనారాయణ మే 24 న ఎల్బీనగర్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు రావాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నట్లు సత్యనారాయణ మధుయాష్కీ గౌడ్ కు వివరించారు. రాజకీయాలకు అతీతంగా జరిగే బీసీ ప్రభంజనం సభకు తెలంగాణలోని అన్ని పార్టీల బీసీ నాయకులు హాజరు కానున్నారు అని సత్యనారాయణ తెలిపారు. అదే విధంగా బీసీ సంఘాల నాయకులతో పాటు బీసీ




విద్యావంతులు మేధావులు బీసీ విద్యార్థి సంఘాల నేతలు బీసీ ప్రభంజనం సభకు హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు లేవు కనీసం కార్పొరేషన్ ఎన్నికల్లో అయిన బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ సభ జరుగుతుందన్నారు. మే 24 న ఎల్బీనగర్ ఎస్ కె గార్డెన్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్ ను సత్యనారాయణ కలవడం బీసీ ఉద్యమానికి ప్రాధాన్యత సంతరించుకుంది అనీ ఎస్సీ ఎస్టీ బీసీ జెఎసి కన్వీనర్ తెలంగాణ వెంకన్న అన్నారు. మధుయాష్కీ గౌడ్ ను ఉప్పు సత్యనారాయణతో పాటు తెలంగాణ వెంకన్న కూడా శనివారం కలుసుకొని బీసీ ప్రభంజనం సభకు రావాలని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసిన మధుయాష్కీ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న నేపథ్యాన్ని ఈ సందర్భంగా వెంకన్న మధుయాష్కీ గౌడ్ తో పంచుకున్నారు. అదే విధంగా బీసీ ఉద్యమానికి కూడా మధుయాష్కీ గౌడ్ మద్దతు ఉంటే బీసీ ఉద్యమం బలోపేతం అవుతుందన్నారు. రాజ్యాధికారానికి దూరంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మే 24 న ఎల్బీనగర్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు ఎస్సీ ఎస్టీ బీసీ జెఎసి సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తుందని వెంకన్న తెలిపారు.

## జల్‌పల్లిలో జనగణన అవగాహన ర్యాలీ

**- విధుల్లో నిర్లక్ష్యం వహించిన 52 మందికి షోకాజ్ నోటీసులు జారీ**





**బాలాపూర్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జల్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో మే 11 నుండి జూన్ 9 వరకు జరగనున్న జనగణన కార్యక్రమంపై సూపర్వైజర్లతో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఛార్జ్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ బి. వెంకట్ రామ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, "జనగణన విధుల నుండి ఎవరికి మినహాయింపు లేదు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విధులు నిర్వర్తించాలి. సూపర్వైజర్లు ప్రతిరోజూ ఎన్యూమరేటర్ల పనిని పర్యవేక్షించాలి" అని సూచించారు.విధుల్లో నిర్లక్ష్యం వహించిన 52 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బందితో కలిసి జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.డిప్యూటీ కమిషనర్ ప్రజలను ఉద్దేశించి, "ఎన్యూమరేటర్లకు సహకరించి తమ వివరాలను సమర్పించడం ద్వారా జనగణన విజయవంతం చేయాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వినయ్‌కుమార్, సిబ్బంది మధుసూదన్ రెడ్డి, అభిరామ్, వినయ్, లోకేష్, నరేష్, మహేష్, సురేష్తో పాటు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య**

**కల్వకుర్తి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డును శనివారం సందర్శించిన రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య మొక్కజొన్న రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ సరైన విధంగా కొనుగోలు జరగక రైతులు రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా సాగైన మొక్కజొన్నలో సగానికి పైగా పంట ప్రైవేటు వ్యాపారుల చేతుల్లోకి వెళ్తోంది. కొంతమంది దళారులు, కమిషన్ ఏజెంట్లు మార్కెట్ అధికారులతో కుమ్మక్కై మద్దతు ధర పొందుతున్నారు" అని ఆరోపించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వెంకటయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పులిజాల పరశు రాములు, మండల నాయకులు కోడెల కృష్ణయ్య యాదవ్, వార్ల అశోక్ యాదవ్, కొరపాల తిర్పతయ్య, కావలి చంద్రయ్య, ఉప్పరి సాయిరాం, రైతులు అంజయ్య, చెన్నయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ లీవ్ పిటిషన్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం -- టీపీటీఎఫ్

**హైదరాబాద్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) డిమాండ్ చేసింది.రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి సంయుక్త ప్రకటనలో మాట్లాడుతూ, "1-9-2004 ముందు నోటిఫికేషన్ ఇచ్చి, ప్రభుత్వ ఆలస్యం వల్ల నియామకం పొందిన ఉపాధ్యాయులను కొత్త పెన్షన్ విధానంలోకి నెట్టివేయడం అన్యాయం. కేంద్ర ప్రభుత్వం 57/4, 57/5 ఉత్తర్వులు, అలాగే హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు స్పష్టంగా పాత పెన్షన్ వర్తింపజేయాలని పేర్కొన్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేసి ఉపాధ్యాయుల హక్కులను అడ్డుకోవడం తీవ్రంగా ఖండించదగిన చర్య" అని అన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో జరిగిన చర్చల్లో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం తరఫున లీవ్ పిటిషన్ వేయడం సరైనది కాదని టీపీటీఎఫ్ పేర్కొంది."2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధన కోసం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగుతుంది" అని నాయకులు స్పష్టం చేశారు.

## మహేశ్వరం ఎంపీడీవో శైలజా రెడ్డికి పదోన్నతి

**రంగారెడ్డి, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



మహేశ్వరం మండల ఎంపీడీవో శైలజా రెడ్డికు పంచాయతీ రాజ్ శాఖలో పదోన్నతి లభించింది. హైదరాబాద్‌లోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో ఫైనాన్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆమెను డిప్యూటీ సీఈఓగా నియమించారు.ఆర్థిక పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందించినందుకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించినట్లు అధికారులు తెలిపారు. సహచరులు, సిబ్బంది శైలజా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.కొత్త బాధ్యతల్లో కూడా సమర్థంగా పనిచేసి శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని శైలజా రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి

**- నందు రాథోడ్**



**ఆమనగల్లు, మే 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ నందు రాథోడ్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. (నేడు) 10న హైద్రాబాద్ రానున్న మోదీ రూ. 7వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

## సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ నరేందర్ రెడ్డి**




**ఆమనగల్లు, మే 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా శనివారం మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ నరేందర్ రెడ్డి, మండలం వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇరిగేషన్ ఏడి నరేందర్ రెడ్డి, ఏఈ తిరుపతి నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. భూసార పరీక్షలు.. దాని ఉపయోగాలు, నానో యూరియా ఉపయోగించే విధానం, ఉపయోగాలు.. వరి, పత్తిలో మేలైన విత్తన రకాల ఎంపిక వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇరిగేషన్ ఏడి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నీటి వనరుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సాగునీటి సదుపాయాలు మెరుగుపరచడం, నీటి వనరుల పరిరక్షణే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ లు భూదేవి, బాలకృష్ణ, ప్రభావతి, మీనాక్షి, నికిత మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, మే 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

నిరుపేదల సొంతింటి కలను తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామంలో దుర్గం రజిత శ్రీశైలం మరియు సోమరాజు కవిత యాదగిరి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు. నిత్యం గృహప్రవేశాల్లో పాల్గొని లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం చూడటం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల పేరుతో కాలయాపన చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు తాళ్ళ రవీందర్, రమేష్, సింగల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, వాడు సభ్యురాలు నక్క బౌరమ్మ నాయకులు జైపాల్ రెడ్డి, శ్రీను, రవీందర్, పరేషాం, మహేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- కలెక్టర్ స్నేహ శబరిష్**



**మహబూబాబాద్, మే 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గంగారం, మహబూబాబాద్ మండలాల్లో పర్యటించి ఆరోగ్య కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించాలని, వేసవి తీవ్రతలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని, అవసరమైతే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి మాత--శిశు మరణాలను తగ్గించాలని, లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అకాల వర్షాల సూచన ఉన్నందున అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబడిందని తెలిపారు.రైతులు ఇబ్బంది పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కలెక్టర్, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో రైతులు హెల్ప్‌లైన్ 7995050789 కు సంప్రదించాలని సూచించారు.

# లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిన కేంద్రం



**న్యూఢిల్లీ మే 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఐదేళ్ల తర్వాత కేంద్రం లేబర్ కోడ్స్‌ని అమల్లోకి తెచ్చింది. నాలుగు లేబర్ కోడ్లకు సంబంధించిన వివరాలను ప్రచురించింది. వేతనాల కోడ్, 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం -- పని పరిస్థితుల కోడ్ 2020 అనే నాలుగు కోడ్‌లు 2025 నవంబర్ 21 నుండి అమల్లోకి వచ్చాయి. 29 లేబర్ కోడ్లను సరళీకరించి నాలుగు కోడ్‌లుగా మార్చారు. కాగా, నాలుగు కోడ్‌ల క్రింద ఉన్న నిబంధనలు ఇప్పుడు ప్రభుత్వ అధికారిక గెజెట్‌లో నోటిఫై చేయబడ్డాయని, దీనితో కార్మిక చట్టాల పూర్తి అమలు ప్రక్రియ పూర్తయిందని ఒక అధికారి పీటీఐకి తెలిపారు. నవంబర్ 21, 2025న కార్మిక చట్టాలు దేశ చట్టంగా మారినప్పటికీ, నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని వివరణలు ఇవ్వలేదని ఆయన వివరించారు. భాగస్వాముల నుండి అభిప్రాయ సేకరణ కోసం ముసాయిదా నియమాలను డిసెంబర్ 30, 2025న ప్రచురించారు. చట్టపరమైన పరిశీలన తర్వాత వాటిని నోటిఫై చేశారు. కొత్త చట్టాలను పూర్తిగా అమలులోకి తీసుకురావడానికి నాలుగు కోడ్‌ల కింద నియమాలను తాజాగా ప్రచురించడం జరిగింది అని అధికారి తెలిపారు.

# నేవీ చీఫ్‌గా .. వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియామకం



**న్యూఢిల్లీ మే 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారతీయ నౌకాదళం తదుపరి చీఫ్‌గా వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ నియమితులయ్యారు. నావీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. దినేశ్ త్రిపాఠి పదవీకాలం మే 31వ తేదీన ముగియనున్నది. వెస్ట్రన్ నావెల్ కమాండ్‌లో ప్రస్తుతం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్‌గా స్వామినాథన్ చేస్తున్నారు. నావల్ స్టాఫ్‌కు చీఫ్‌గా కూడా స్వామినాథన్‌ను ప్రభుత్వం నియమించింది. రక్షణ శాఖ దీనిపై ప్రకటన చేసింది. 1987 జూలై 1వ తేదీన భారతీయ నౌకాదళంలో ఫ్లాగ్ ఆఫీసర్‌గా స్వామినాథన్ చేరారు. కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ యుద్ధంలో ఆయనకు ప్రత్యేకత ఉన్నది. ఖడకవసలలో ఉన్న నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చదివారు. బ్రిటన్‌లోని శ్రీవెనహంలో ఉన్న జాయింట్ సర్వీసెస్ కమాండ్ అండ్ స్టాఫ్ కాలేజీలో చదివారు. మహారాష్ట్రలోని కరంజా జిల్లాలో ఉన్న కాలేజ్ ఆఫ్ నావెల్ వార్‌ఫేర్‌లో గడిపారు. అమెరికా నివ్‌పోర్ట్‌లో ఉన్న నావల్ వార్ కాలేజ్‌లో కూడా చదివారు. పరమ విశిష్ట సేవా మెడల్, అతి విశిష్ట సేవా మెడల్, విశిష్ట సేవా మెడల్ అందుకున్నారు. నౌకాదళంలో అనేక కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆపరేషనల్, స్టాఫ్, ట్రైనింగ్ అపాయింట్ చేపట్టారు. క్షిపణి సామర్థ్యం కలిగిన ఐఎన్‌ఎస్ విద్యుత్, వినాశ్ వెసల్స్‌ను కమాండ్ చేశాడు. మిస్సైల్ నౌక ఐఎన్‌ఎస్ కులిష్ , గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్ ఐఎన్‌ఎస్ మైసూరు, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య కూడా ఉన్నాయి.

# రైతులకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యం

**- సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్**
**- కడ్తాల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చైర్మన్ గంప వెంకటేష్ కు ఘనసన్మానం**



**ఆమనగల్లు, మే 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతులకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యమని సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయనను కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడు కడారి రామకృష్ణ వార్డు సభ్యులు కొప్పు కృష్ణ, అమృతం పాండు, జగదీష్, జివిజి యువజన సంఘం సభ్యులు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించి వెంకటేష్ గుప్తాకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగల్ విండోల ద్వారా రైతన్నలకు పనిముట్లు, సబ్సిడీ రుణాలు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతిగా వ్యవహరించి దేశంలో ఎక్కడలేని రైతు బంధు, భీమా లాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగల్ విండో వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కృషి చేసిందని హైకోర్టు ఆదేశాల మేరకు మళ్లీ న్యాయమే గెలిచిందని రైతుల పక్షాన సింగల్ విండో వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రైతన్నలు ఎన్నిక ద్వారానే పాలకవర్గాన్ని ఎన్నుకునేటట్టు తీర్పు ఇవ్వడంతో పాటు పాలకవర్గాన్ని కొనసాగించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. వెంకటేష్ గుప్తాను సన్మానించిన వారిలో మైనార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఇర్షాద్, గన్నుమర్ల తండా మాజీ సర్పంచ్ మోత్య నాయక్, జీవిజి సంఘం సభ్యులు సిద్దిగారి సురేష్, మూడ రవి, సిద్దిగారి వెంకటేష్, పోతుగంటి సాయి, సోషల్ మీడియా కన్వీనర్ కంబాలపల్లి అంజి, గానుగుమర్ల తండా నాయకులు సక్రు నాయక్, చంద్రు నాయక్, మోత్యా నాయక్, హోగ్య నాయక్, భాను, జయందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయంలో మార్ఫింగ్ మృగం బండారం

## వాట్సాప్ వెబ్ లాగిన్‌తో వెలుగులోకి వికృత చేష్టలు

**హుస్నాబాద్, మే 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ మండల ప్రజలకు సేవలందించాల్సిన విద్యుత్ శాఖ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల గౌరవాన్ని దెబ్బతీసే సంచలన ఘటన వెలుగుచూసింది. కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి తోటి మహిళా ఉద్యోగుల ఫోటోలను రహస్యంగా సేకరించి అశ్లీల చిత్రాలతో మార్ఫింగ్ చేసిన దారుణం బయటపడటంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. హనుమకొండ జిల్లా ఎర్రబెల్లికి చెందిన మహేష్ గత తొమ్మిదేళ్లుగా హుస్నాబాద్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ సహోద్యోగుల నమ్మకం సంపాదించిన అతడు, అదే విశ్వాసాన్ని దుర్వినియోగం చేస్తూ గత నాలుగేళ్లుగా మహిళా ఉద్యోగుల ఫోటోలను సేకరించి వాటిని అశ్లీల చిత్రాలతో మార్ఫింగ్ చేస్తున్నట్లు సమాచారం.అయితే అతని వికృత చర్యలు అనుకోకుండా బట్టబయలయ్యాయి. కార్యాలయ కంప్యూటర్లో తన వాట్సాప్ వెబ్ లాగిన్‌ను అలాగే వదిలేయడంతో అసలు వ్యవహారం బయటపడింది.



కంప్యూటర్లో మార్ఫింగ్ చేసిన అశ్లీల ఫోటోలను గమనించిన తోటి సిబ్బంది ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే బాధిత మహిళా ఉద్యోగులు డీఈ కృష్ణయ్యకు ఫిర్యాదు చేయడంతో పాటు షీ టీమ్స్‌ను ఆశ్రయించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి మహేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వ్యక్తిగత ల్యాప్టాప్, కార్యాలయ కంప్యూటర్‌తో పాటు ఇంటి వద్ద ఉన్న ఇతర డిజిటల్ పరికరాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక పరిశీలనలో భారీ సంఖ్యలో అశ్లీల వీడియోలు, మార్ఫింగ్ ఫోటోలు లభ్యమైనట్లు తెలిసింది. కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు మహిళా ఉద్యోగుల ఫోటోలను లక్ష్యంగా చేసుకుని ఈ వికృత చర్యలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన మహేష్‌పై ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలను ఇతరులకు పంపించాడా, సోషల్ మీడియాలో పంచుకున్నాడా, విక్రయించాడా అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.తోటి ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేస్తూ కార్యాలయ వాతావరణాన్నే కలుషితం చేసిన ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళా ఉద్యోగుల భద్రత, గౌరవ పరిరక్షణ విషయంలో శాఖాధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

# క్రూయిజ్ షిప్ లో నోరో వైరస్ కలకలం

**- 115 మందికి అనారోగ్యం ..!**



**అమెరికా మే 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రిన్సెస్ క్రూయిజ్ షిప్ లో నోరో వైరస్ కలకలం రేగింది. ఫోర్ట్ లాడర్‌డేల్ నుండి బయలుదేరిన ప్రిన్సెస్ క్రూయిజ్ షిప్‌లో 100 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బంది నోరోవైరస్ బారినపడ్డారని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ గురువారం తెలిపింది. కరేబియన్ ప్రిన్సెస్ నౌకలో మొత్తం 102 మంది ప్రయాణికులు, 13 మంది సిబ్బంది అనారోగ్యానికి గురైనట్లు సిడిసి వెల్లడించింది. మొత్తంగా 115 మందికి ఈ వైరస్ సోకినట్లు అధికారులు వెల్లడించారు.

**అధికారుల చర్యలు ....**
నౌకను శుభ్రపరిచడం, క్రిమిసంహారక ప్రక్రియలను ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. మల నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న ప్రయాణికులు, సిబ్బందిని వేరుగా ఉంచి చికిత్స అందిస్తున్నారు. ప్రయాణం మొత్తం సమయంలో కేసులు క్రమంగా పెరిగాయి. ఒక్కసారిగా కాకుండా దశలవారీగా ప్రయాణికులు అస్వస్థతకు గురయ్యారు. మొత్తం ప్రయాణికుల్లో 3 శాతానికి మించి కేసులు నమోదుకావడంతో జణజ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ నౌక ఏప్రిల్ 29న పోర్ట్ ఎవర్గ్లేడ్స్ నుండి బయలుదేరి, మే 11న పోర్ట్ కెనవెరాల్‌కు చేరుకోవాల్సి ఉంది. నౌకలోని 3,116 మంది ప్రయాణికులలో సుమారు 3.3 శాతం మంది, సిబ్బందిలో 1.2 శాతం మంది అనారోగ్యానికి గురయ్యారని సిడిసి తెలిపింది. ప్రయాణంలో భాగంగా ఓడ అరుబా, బొనైర్, ప్యూర్టో రికో, బహామాస్ వంటి పర్యాటక ప్రాంతాల్లో ఆగింది. ఈ సమయంలోనే ప్రయాణికుల్లో అనారోగ్య లక్షణాలు కనిపించడం ప్రారంభమయ్యాయి.

**అతిసారం, వాంతుల వ్యాప్తి ....**
సిడిసి (వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రం) వివరాల ప్రకారం .... అమెరికా సంయుక్త రాష్ట్రాలలో అతిసారం, వాంతుల వ్యాప్తికి నోరోవైరస్ ప్రధాన కారణం. ఇది ఇతరులతో ప్రత్యక్ష సంబంధం ద్వారా, వైరస్‌తో కలుషితమైన ఆహారం, ద్రవాలను సేవించడం ద్వారా, అలాగే కలుషితమైన ఉపరితలాలను తాకడం ద్వారా వ్యాపిస్తుంది. ఉపరితలాలను క్రిమిరహితం చేయడం, తరచుగా చేతులు కడుక్కోవడం ద్వారా నోరోవైరస్‌ను నివారించవచ్చని సిడిసి పేర్కొంది.

**నోరోవైరస్ అంటే ?**
నోరోవైరస్ అనేది కడుపు, ప్రేగులకు సోకే అత్యంత అంటువ్యాధి వైరస్. ఇది చాలా వేగంగా వ్యాపిస్తుంది. ముఖ్యంగా మూసి ఉన్న, రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఈ వైరస్ వ్యాప్తి ప్రమాదం అధికంగా ఉంటుంది. అందుకే క్రూయిజ్ షిప్‌లలో ఇలాంటి వైరస్‌లు త్వరగా వ్యాపిస్తాయి. ఈ వైరస్ సోకిన వ్యక్తి చేతులు, ఆహారం, నీరు లేదా వారు తాకిన వస్తువుల ద్వారా ఈ వైరస్ ఇతరులకు సులభంగా వ్యాపిస్తుంది. బఫే ఆహారం, స్విమ్మింగ్ పూల్స్, ఎలివేటర్లు, హ్యాండ్‌రైల్స్ వంటి సామూహిక వినియోగ వస్తువులు వైరస్ వ్యాప్తికి కారణమవుతాయి.

# నీలగిరి - సాహితీ సంగమం

## 4వ వారం

తే. గీ

నగలు ధరియించి నట్టింట నడచుచున్న
ఆలి సిగలోని మల్లెలు ఆశ రేప
వగలమారి కులుకులె త పనను పెంచె
పగనె బట్టిన యట్లుగా బంధులొచ్చె.

2.తే గీ

భానుని భగభగలె పైరును మాడ్చెగా
పగనె పట్టియట్లు వాన రాక
వగలుపోతు నీరడుగంటి పోయెగాద
సిగల పట్లు మొదలు చింత పెరిగె.

తే. గీ
3
పరమ పావని గంగమ్మ పరుగు తీయ
రాచ ఠీవితో సాగుచు రంజిలుచును
విశ్వనాథు వైభవమునే వేయి నోళ్ల
పొగుడుచున్నట్లుపరవళ్లు త్రొక్క సాగె!

డా జి భవానీ కృష్ణమూర్తి
హైదరాబాదు

---

### శీర్షిక:- పానిపూరి బండి
### ప్రక్రియ :- ఆటవెలది

చిత్రమైన పూరి చిన్నచిద్రము చేసి
ఆలు కూర్మతోడ ఉల్లి చేర్చి
రసమునింపి నోట రమ్యమని తినగ
పానిపూరియంట దానిపేరు

భిక్షమెత్తుచుండు లక్షాధికారైన
చిప్పపట్టుకొనుచు చిత్రముగను
ఒకటి వెనుక యొకటి యేకదాటిగ వేయ
పానిపూరి తినును బండి వద్ద

విజయప్రసాద్ నలుమాసు
కవి, తెలుగు బోధకులు
తేనియలు ప్రక్రియ రూపకర్త
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమకవి పురస్కార గ్రహీత

---

### -: వేసవి సెలవులు :-

వేసవి సెలవులు వేచి చూడగ వచట్వ
ఆటపాటలనాడి యలసిపోవఁ
సెల్లు ఫోనునుబట్టి సేదతీరుచునుండె
దూరదర్శనమందు తీరు మార్చు
శిక్షకులకడను శిక్షణబొందుచూ
నిపుణులగుచునుండ్రి నేర్పు తోడ
ఈతకొలువులందునీతకొట్టుచునుందు
రారుబయట పిల్లలాడుచుండ్రు.

తేటగీతి:-

ఇవ్విధంబున పిల్లలంతిష్టపడుచు
గడుపుచుండిరి సెలవులన్గరిమ గలిగి
పిల్లలెల్లరకెంతయొ ప్రీతికరము
అమ్మ తల్లిగారాత్మీయతందుకొనుచు వేసవి సెలవులఁబెంచ
వేచిచూత్రు
బాధపడుచు వారు బడుల బాట పట్ట్వ
తిరుగు పయనమౌదురుగాదె తీరుబడిగ.

కశోర్ఘుల నాగేశ్వర్ శర్మ,
ధర్మపురి.

---

### శీర్షిక-తెలుగు పద్యవైభవము.

మ.
తెలుగున్ బల్కులు తీయతేనెలని కీర్తింగాంచె సత్యంబిదే
తెలుగుం కైతలు నాంధ్రభారతికళాదీప్త స్వభావమ్ములే
లలితాకార శుభాక్షరాకలితమౌ లావణ్యభావాలతో
నెలవై వెల్గె వసుంధరాస్థలిని వన్నెల్ గూర్చి వేయేండ్లుగా.

తే.గీ.
ఆంధ్రసాహిత్యలోకాన నక్కజమగు
పద్యవిద్యయె భారతీ వరము సుమ్ము
భువివధానముల్ పాండిత్యభూషగాగ
మధురమంజులనాదమే మనతెలుంగు.

రచన-అవధానిని.డా.గాయత్రీదేవి.

---

సీ!!

నీపాద ధూళిని నిక్కమ్ముగా నమ్మి
నుదుట ధరించెద సదమలాంగ!!
నీబాధలెల్లను నాబాధలంచును
నేనోర్చుకొనెదను నిర్మలముగ!!
నీకంటి చెమ్మను నాకంటి చెమ్మని
పైపంచెతోడన మాపెదనయ!!
నీకాలి నడకను నాకాలి నడకగా
దూరతీరాలను చేరెదనయ!!

తే!!గీ!!

నాది నీదను భేదము నాకులేదు
నీది కానిదేదైనను నాదికాదు
నాది నాదన్న మాటను నమ్మరాదు
నమ్ము రేపాల పురవాస నారసింహ!!

గడ్డం కృష్ణారెడ్డి!రేపాల!సూర్యాపేట!!

---

### శీర్షిక: ప్రభాతవేళ

తే.గీ.

తరణి వినువీధి వెలుగుచు తరలి రాగ
చిమ్మ చీకట్లు మహిలోన చెదిరి పోయె
మహిని బద్ధకము వదలి మనుజులంత
నిత్య కృత్యములు సలుప నిదుర వీడు

తే.గీ.

వెలుగు రేఖలు నభమందు వెల్లి విరిసి
పసిడి కాంతులు వెల్లువై పరచుకొనగ
కాంచి తెల్లవారినదని ఖగములన్ని
కూటి కొరకు నెగిరి పోవు గూళ్ళు వీడి ..

తే.గీ.

పంట పొలముల నెగయుచు పైరగాలి
చల్లబరచి మేల్కొలుపగ జగతి నంత
కష్టపడగ చేలకు నేగు కర్ష కాళి
చెమట చిందించి చేయగ సేద్యమునకు

మరింగంటి శ్రీనివాస్
హైదరాబాద్

---

### శీర్షిక: వేంకటేశ స్తుతి

ఉ.
మానస ముందు నిత్యమును మాధవ నామము భక్తిగొల్చెదన్
గానము చేయుచుండెదను గల్పుచు గాత్రము నీదు కీర్తనల్
ధ్యానమె నీదు నాకెపుడు తల్తును నిన్ను మనోహరంబుగా
మానస నిత్య వాస యనుమానము సేయకు వేంకటేశ్వరా

మత్తకోకిల
ఏక మౌదుము సేవజేయగ నెప్పుడున్పురుషోత్తమా
శ్రీకరంబగు నీదు నామము చేరి కొల్చెద మెంతయో
స్వీకరింపగ నీ ప్రసాదము సేమమొందెద మెప్పుడున్
శోక బాధలు లేక మాకును చూడు వేంకటనాయకా

సత్యనారాయణ బొలిశెట్టి,
హైదరాబాద్

---

### శీర్షిక... విశ్వకవి

పద్యము(ఆటవెలది)

(1) విశ్వమందు వెలిగె విశ్వకవియెనాడు
జనగణమన గీతి జగతి నిలిపి
కీర్తినొడిసె వారి గీతాంజలి రచన
జాతినొకటి జేసి జగతి నిలిపె!

(2) దేశభక్తి తోడ దేదీప్యమానమై
వెలుగు నింపు గొప్ప వేదికవుచు
కమ్మనైన కవిత కవిరవీంద్రుడె రాసి
శాంతిబాట జూపి కాంతి చిందె!

(3) సకల కళల నిధియె శాంతినికేతనం
జ్ఞానదీపిక వలె జగతి వెలిగె
భారతీయ ఖ్యాతి పరిఢవిల్లెడి రీతి
నిలిచె కావ్య రచన నిశ్చలముగ!

కొంటికర్ల లలిత
ధర్మపురి

---

### సీసము:-

పాద పాదమునను పదములు పరుగులై
పరుగెత్తెనే మేటి పద్యమునను,
లెగ్గెలు, బైలకు లేపి కొట్టెడి సిక్సు
భూమిపై నురుకుచు పోవ ఫోర్లు,
లైన్ అండు లెన్తులో లంఘించు బౌలింగు
వికెట్లు టపటపా విరుగుచుండ,
పక్షులై యెగురుచు పట్టెడి క్యాచులు
చప్పట్ల శ్రోతల సంబరాలు
....
తే. గీ.
పనులు నాఫీసులన్నియు ప్రక్కకెట్టి!
అన్ని వయసుల వారికి హాయిగొలుపు!
క్రికెటు నేడిట్లు నభిమాన క్రీడ యయ్యె!
చూడ బోదము రారండి సుజనులార!!
....
కవికోకిల తిప్పారపు లక్ష్మీ
నర్సయాచార్యులు
వెదిర

---

### నేనే ఒక సృష్టిని

నేను ఒక సృష్టిని
నన్ను సృష్టించిన వాడు నాలోనే ఉన్నాడు
నాలోని సృష్టికర్త నన్ను ఇంత అందంగా మలిచాడు
అందమైన శిల్పంగా చెక్కాడు
నాలో ఇంతటి ఆనందానికి కారణమైన
ఆ సృష్టికర్త నాలోనే ఉన్నాడు!
నేనే ఒక సృష్టికర్తను
నన్ను నేను ఎలా మలుచుకోలో
నాలోని సృష్టికర్తకు తెలుసు
అంతరంగంలో ప్రతిక్షణం దర్శిస్తూనే ఉంటాడు
ప్రతిక్షణం నన్ను గమనిస్తూనే ఉంటాడు
నా అంతర్ముఖంలోనే దాగి ఉన్నాడు
విశ్వాన్ని సృష్టించి అణువు అణువులో ఉండగలిగే సృష్టికర్త
నా అంతరంగంలోను దాగి ఉన్నాడు

సాహితీ కిరీటి సాయి టేకుర్ల
నిజామాబాద్ జిల్లా

---

### శీర్షిక: స్వార్థము

సీసము:

స్వార్థము కపటము సంకుచితత్వము
మ్రింగును భవితను! మేల్కొన వలె!
గడచిన వర్తన విడువక తలపున!
వగచుట నొసగదు వచనములను!
కావున చేసిన కాని పనులనిక
మరచిన మేలగు! మనుజులార!
యందఱొమొకటై యందుకొనగలము!
యద్భుతములను! సత్యమిది! ధరను!

తేటగీతి:

నిన్నటి వఱకు చేసిన నిందలటులె
యితర దుశ్చర్యల మరచి యింపు గాను
సాగిన భవిత తీయటి జ్ఞాపకములు
విజయములును గల్గును గద! వింత కాదు.

ఇరువంటి నాగ దుర్గా మాధురీ
దేవి ఆనాగినిరిభాగ్యనగరము

# బిజినెస్

## స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు.

గత కొద్ది రోజులుగా బంగారం ధరలు పెద్దగా హెచ్చు తగ్గులకు గురి కాకుండా స్థిరంగా కొనసాగుతున్నాయి. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1.5 లక్షలకు దగ్గర్లోనే ఉంటోంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాలతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి కారణంగా బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,52,670గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,39,940గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,52,870గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,090గా ఉంది . మరోవైపు వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి (ాఅశ్రీజవతీ జూతీఱఎవం్ శీఝఎ). కిలోకు వంద రూపాయల మేర పెరుగుదల నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర



రూ.2,74,800గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,100గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,74,800గా, బెంగళూరులో రూ.2,75,100గా ఉంది.

## ఎస్‌బీఐ లాభం రూ.19,684 కోట్లు

**క్యూ4లో 6 శాతం వృద్ధి.. ఒక్కో షేరుకు రూ.17.35 డివిడెండ్**

న్యూఢిల్లీ

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికాని (క్యూ4)కి స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.19,684 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు ఆర్జించిన రూ.18,643 కోట్ల కన్నా ఇది 6 శాతం ఎక్కువ. మార్చి త్రైమాసికంలో బ్యాంకు మొత్తం ఆదాయం రూ.1,43,876 కోట్ల నుంచి రూ.1,40,412 కోట్లకు తగ్గింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు రూ.1,23,098 కోట్ల వడ్డీ ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆర్జించిన వడ్డీ ఆదాయం రూ.1,19,666 కోట్లుగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 1.82 శాతం నుంచి 1.49 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు కూడా 0.47 శాతం నుంచి 0.39 శాతానికి చేరాయి. ఇక కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన క్యూ4లో ఎస్‌బీఐ నికర లాభం రూ.19,600.46 కోట్ల నుంచి రూ.19,648.87 కోట్లకు పెరిగింది. మొత్తం ఆదాయం రూ.1,79,562 కోట్ల నుంచి రూ.1,81,079 కోట్లకు పెరిగింది. కాగా మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 13 శాతం వృద్ధితో రూ.80,032 కోట్ల స్టాండ్‌ఎలోన్ నికర లాభాన్ని బ్యాంకు ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో లాభం రూ.70,901 కోట్లుగా ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.17.35 డివిడెండ్‌ను బ్యాంకు బోర్డు ప్రకటించింది.

## తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఎయిర్ ఇండియా

**సేవలు, జీతాల్లో కోతకు**
**యాజమాన్యం యోచన**

న్యూఢిల్లీ

మధ్యప్రాచ్యంలోని యుద్ధ పరిస్థితుల ప్రభావంతో ఎయిర్ ఇండియా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితి కొనసాగితే రాబోయే మూడు నెలల్లో విమాన సేవలను 20 శాతం వరకు తగ్గించడంతో పాటు, కొంతమంది ఉద్యోగులను వేతనం లేని సెలవుపై పంపే యోచనలో సంస్థ ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. గురుగ్రామ్‌లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభించినట్లు సమాచారం. ముఖ్యంగా సాంకేతికేతర ఉద్యోగులను బలవంతపు సెలవుపై పంపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల బోనస్‌లలో



కోత, జీతాల తగ్గింపు, సాంకేతిక సిబ్బందిని తాత్కాలికంగా తొలగించడం వంటి చర్యలను కూడా యాజమాన్యం పరిశీలిస్తున్నట్లు సమాచారం. వైస్ ప్రెసిడెంట్ స్థాయి కంటే పైస్థాయి అధికారుల జీతాల్లో కోత విధించే ప్రతిపాదన కూడా చర్చలో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ ఇండియా రూ.220 బిలియన్ల నష్టాన్ని నమోదు చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. మధ్యప్రాచ్య ఘర్షణల కారణంగా గగనతల ఆంక్షలు పెరగడం, విమాన ఇంధన ధరలు భారీగా పెరగడం వల్ల నిర్వహణ వ్యయాలు గణనీయంగా అధికమయ్యాయి. ఇప్పటికే సంస్థ సుమారు 500 అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకునే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. అయితే, ఈ అంశాలపై ఎయిర్ ఇండియా అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

# స్పోర్ట్స్

## యశస్వి జైస్వాల్‌పై రెండేళ్ల నిషేధం?

టీమిండియా భవిష్యత్తు స్టార్లుగా వెలుగొందుతున్న యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు ఇప్పుడు అనూహ్యమైన చిక్కుల్లో పడ్డారు. జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వీరిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయడం క్రీడా వర్గాల్లో పెను సంచలనంగా మారింది. డోపింగ్ పరీక్షల కోసం తమ ఆచూకీ (వేర్ అబౌట్స్) తెలపడంలో విఫలమవ్వడం, అలాగే అధికారులు పరీక్షల కోసం వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోవడంతో నాడా ఈ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్ ఐపీఎల్‌లో బిజీగా ఉండగా.. షఫాలీ వర్మ ప్రపంచకప్ విజయానంతరం విరామంలో ఉంది. అంతర్జాతీయ క్రీడా నిబంధనల ప్రకారం.. 'రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్'లో ఉన్న ప్రతి అథ్లెట్ తమ రోజువారీ షెడ్యూల్‌ను నాడా యాప్‌లో అప్‌డేట్ చేయాలి. దీనిని 'వేర్ అబౌట్స్' అంటారు. అంటే అధికారులు నోటీసు ఇవ్వకుండా ఏ సమయంలోనైనా వచ్చి డోపింగ్ శాంపిల్స్ సేకరించే అధికారం కలిగి ఉంటారు. యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు తాము రిజిస్టర్ చేసిన ప్రదేశాల్లో అధికారులు తనిఖీకి వెళ్లినప్పుడు అక్కడ లేకపోవడంతో దీనిని నిబంధనల ఉల్లంఘనగా నాడా



పరిగణించింది. క్రీడాకారులకు ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. 'వేర్ అబౌట్స్ ఫెయిల్యూర్' చట్టం ప్రకారం.. 12 నెలల వ్యవధిలో మూడుసార్లు ఇలా పరీక్షలకు గైర్హాజరైతే.. అది డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయిన దానితో సమానంగా పరిగణించబడుతుంది. ఒకవేళ వీరు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోతే.. విచారణ అనంతరం వీరిద్దరిపై గరిష్టంగా రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంది. అదే జరిగితే వీరి కెరీర్ తీవ్రమైన సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది. ఈ నోటీసులు కేవలం ఆ ఇద్దరు ఆటగాళ్లకే కాదు, మొత్తం భారత క్రికెట్‌కే పెద్ద ఆందోళనగా మారాయి. యశస్వి జైస్వాల్ రాజస్థాన్ రాయల్స్ జట్టులో కీలక ఆటగాడు మాత్రమే కాదు.. టీమిండియా ఓపెనింగ్ విభాగంలో విశ్వసనీయమైన ప్లేయర్. అలాగే షఫాలీ వర్మ మహిళా క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటర్. వీరిద్దరూ లేకపోవడం అంటే జట్టు బలహీనపడటమే. ముఖ్యంగా ఐపీఎల్ కీలక దశలో ఉండగా యశస్వి జైస్వాల్‌కు ఇటువంటి నోటీసులు రావడం రాజస్థాన్ యాజమాన్యానికి పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతానికి నాడా వీరికి వివరణ ఇచ్చుకోవడానికి కొంత సమయం ఇచ్చింది. తమ ప్రయాణాలు లేదా అత్యవసర కారణాల వల్ల పరీక్షలకు అందుబాటులో లేమని నిరూపించుకోగలిగితే వీరు ఊపిరి పీల్చుకోవచ్చు. లేని పక్షంలో డోపింగ్ విచారణ కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంటుంది. బీసీసీఐ ఈ విషయంలో క్రీడాకారులకు ఎలా మద్దతుగా నిలుస్తుంది, ఈ యువ ఆటగాళ్లు తమ కెరీర్‌ను ఎలా కాపాడుకుంటారు అనేది ఇప్పుడు క్రికెట్ అభిమానులందరిలో ఉత్కంఠ నెలకొంది.


## ప్లే ఆఫ్ రేసు నుంచి మూడు జట్లు అవుట్..?




ప్రస్తుత సీజన్‌లో టాప్-4 స్థానాల కోసం ఏడు జట్లు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంటున్న కొద్దీ ప్రతి మ్యాచ్ సెమీఫైనల్‌ను తలపిస్తోంది. అయితే, అభిమానులను నిరాశపరుస్తూ మూడు ప్రధాన జట్లు ఈ పోటీ నుంచి పూర్తిగా తప్పుకున్నాయి. మిగిలిన మ్యాచ్‌లలో ఈ జట్లు కేవలం తమ ఆత్మగౌరవం కోసం, పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానం కోసం మాత్రమే తలపడనున్నాయి. అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్‌లో ఘోరంగా విఫలమైంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌లలో కేవలం నాలుగు విజయాలు మాత్రమే నమోదు చేసి, ఏడు మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. గత ఐదు మ్యాచ్‌లలో కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించడం ఆ జట్టు పతనానికి ప్రధాన కారణమైంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో గెలిచినా ఆ జట్టు గరిష్టంగా 14 పాయింట్లకు మాత్రమే చేరుకుంటుంది. ఇది ప్లే ఆఫ్ చేరడానికి ఏమాత్రం సరిపోదు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఈ ఏడాది కూడా అభిమానులను మెప్పించలేకపోయింది. 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది. గణితశాస్త్ర లెక్కల ప్రకారం ముంబైకి ఇంకా స్వల్ప అవకాశం ఉన్నట్లు అనిపించినా, ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడటం, వారి రన్ రేట్ తక్కువగా ఉండటం వల్ల ప్లే ఆఫ్ చేరడం అసాధ్యంగా కనిపిస్తోంది. ముంబై జట్టుకు ఇది వరుసగా మరో నిరాశాజనక సీజన్‌గా మిగిలిపోనుంది. లక్నో సూపర్ జెయింట్స్ కథ కూడా ముగిసిపోయింది. రిషబ్ పంత్ నాయకత్వంలో ఆడుతున్న ఈ జట్టు 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలను మాత్రమే ఖాతాలో వేసుకుంది. వరుసగా రెండో ఏడాది కూడా లక్నో ప్లే ఆఫ్ చేరడంలో విఫలమవ్వడం గమనార్హం. జట్టులోని కీలక ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం, నిలకడలేని ప్రదర్శన జట్టు కొంపముంచింది. అయితే, గత మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై విజయం సాధించి, టోర్నీని గౌరవప్రదంగా ముగించేందుకు లక్నో ప్రయత్నిస్తోంది.

## కృనాల్ పాండ్యా చొక్కా పట్టుకున్న పూరన్..

ఐపీఎల్‌లో తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య రసవత్తర పోరు జరిగింది. ఈ మ్యాచ్ సందర్భంగా మైదానంలో వాగ్వాదం తర్వాత నికోలస్ పూరన్ కృనాల్ పాండ్యా కాలర్ పట్టుకున్నాడు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గురువారం లక్నోలో జరిగిన ఐపీఎల్ 2026 మ్యాచ్ సందర్భంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆల్-రౌండర్ కృనాల్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్ నికోలస్ పూరన్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తొలుత కృనాల్ వేసిన బౌన్సర్‌ను ఆ బ్యాటర్ నేరుగా నేల మీదుగా కొట్టాడు. ఆ బంతి లాంగ్-ఆన్ ఫీల్డర్‌కు కొద్ది దూరంలో పడటంతో పూరన్ ఒక సింగిల్ పరుగు తీశాడు. అతను అవతలి వైపుకు చేరుకోగానే, కృనాల్ అతని వద్దకు వెళ్లగా అప్పుడు వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగిన సంగతి తెలిసిందే. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత అవార్డు ప్రజెంటేషన్ చేసిన క్రమంలో కృనాల్ పాండ్యా షర్ట్ కాలర్‌ను పూరన్ పట్టుకున్నాడు. మ్యాచ్ జరిగే క్రమంలో వాగ్వివాదం అక్కడితో ముగిసినట్లు అనిపించినప్పటికీ, మ్యాచ్ అనంతర దృశ్యాలలో



ఇద్దరు ఆటగాళ్లు ఒకరితో ఒకరు కలిసి కనిపించారు. పూరన్, కృనాల్ కాలర్ పట్టుకున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇద్దరు ఆటగాళ్లు కరచాలనం చేసుకోవడంతో వారి సంభాషణ సానుకూలంగా ముగియడంతో, అది ఒక స్నేహపూర్వక సంభాషణలాగే అనిపించింది. ఈ మ్యాచ్‌లో మిచెల్ మార్ష్ మెరుపు శతకం సాధించగా, ప్రిన్స్ యాదవ్ బౌలింగ్‌లో అదరగొట్టాడు. వర్షం కారణంగా కుదించబడిన మ్యాచ్‌లో ఆర్‌సిబిపై ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో విజయంతో లక్నో సూపర్ జెయింట్స్ ఈ సీజన్ ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. మూడుసార్లు వర్షం అంతరాయం కలగడంతో దాదాపు గంటసేపు ఆట ఆలస్యం కావడంతో, చివరికి ఇరు జట్లకు 19 ఓవర్లకు కుదించారు. ఈ విజయంతో లక్నో జట్టు వరుసగా ఆరు మ్యాచ్‌ల ఓటమి పరంపరకు ముగింపు పలకడమే కాకుండా, ఈ సీజన్‌లో సొంతగడ్డపై తొలి విజయాన్ని కూడా అందుకుంది.